http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

ఆదివారం 18 అక్టోబర్ 2026

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

# విద్యుత్ డిమాండ్‌పై ప్రత్యేక దృష్టి

- నీరు, విద్యుత్ పొదుపుపై ప్రజల్లో చైతన్యం కల్పించండి!
- యువ కళాకారులకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపు..
- ఎల్‌నినో ప్రభావంతో అక్టోబర్‌లోనే పెరిగిన విద్యుత్ డిమాండ్
- నీరు, విద్యుత్ పొదుపుపై సినీ ప్రముఖులు ప్రచారం చేయాలి
- యువ ఫిల్మ్ మేకర్స్‌కు నగదు ప్రోత్సాహకాలు, జ్ఞాపికల ప్రదానం
- ప్రతిభ ఉంటే యువతను ఆపలేరు: ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు

ప్రజల్లోకి బలమైన సందేశం తీసుకెళ్లాలి



హైదరాబాద్

నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించడంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు యువ కళాకారులు ముందుకు రావాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. సమాజంలో ప్రజలకు చేరువయ్యేలా సందేశాలను అందించడంలో సినీ పరిశ్రమకు, యువ దర్శకులకు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు విశేషమైన అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో వాతావరణ మార్పుల - మిగతా3లో




## న్యాయం కోసం నిలబడండి

- విద్యార్థులకు సీజేఐ సూర్యకాంత్ సూచన
- న్యాయవిద్య పూర్తి చేసుకున్న విద్యార్థులు న్యాయం కోసం నిలబడాలి
- రాజ్యాంగ విలువలను కాపాడాలని
- భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ సూచన
- వృత్తిలో నిజాయతీగా ఉంటూ, ఇతరుల సమస్యలను అర్థం చేసుకోవాలి



## సీఆర్పీఎఫ్ జవాన్లకు గుడ్ న్యూస్

- సీఆర్పీఎఫ్‌లో లాన్స్ నాయక్, నాయక్ ర్యాంకుల పునరుద్ధరణకు యోచన
- జవాన్ల పదోన్నతుల్లో జాప్యాన్ని తగ్గించేందుకు కీలక ప్రతిపాదన
- దాదాపు 30 ఏళ్ల క్రితం రద్దయిన ర్యాంకులను మళ్లీ తెచ్చేందుకు కసరత్తు
- త్వరలో దళంలో చేరనున్న అగ్నివీరులకు లబ్ధి చేకూర్చే అవకాశం
- దేశవ్యాప్తంగా సైనిక్ సమ్మేళన్ల ద్వారా అభిప్రాయ సేకరణకు ఆదేశం



## ఫిబ్రవరి నెలలోనే వేసవి పరిస్థితులు

- ఎల్‌నినో తెచ్చిన ముప్పు
- ఫిబ్రవరిలోనే వేసవి ప్రారంభం!
- ఎల్‌నినో ప్రభావంతో శీతాకాలం కూడా అధిక ఉష్ణోగ్రతలతో ఎండాకాలంగా మారనుందని క్లైమేట్ ట్రెండ్స్ నివేదిక వెల్లడి
- 1901 తర్వాత అత్యంత వేడినెలగా 2026 ఆగస్టు రికార్డు సృష్టించింది.
- ఎల్‌నినో ప్రభావంతో ముందుగానే వేసవి ప్రారంభం

హైదరాబాద్

ఎల్‌నినో ప్రభావంతో శీతాకాలం కూడా అధిక ఉష్ణోగ్రతలతో ఎండాకాలంగా మారనుందని క్లైమేట్ ట్రెండ్స్ అధ్యయన నివేదిక వెల్లడించింది. అలాగే 1901 తర్వాత అత్యంత వేడి నెలగా 2026 ఆగస్టు రికార్డు సృష్టించింది. ఎల్‌నినో ప్రభావంతో పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా ఫిబ్రవరి నెలలోనే వేసవి పరిస్థితులు తలెత్తుతాయని క్లైమేట్ ట్రెండ్స్ సంస్థ నివేదించింది. 1950 తర్వాత భారతదేశానికి ప్రస్తుత ఎల్‌నినో అత్యంత తీవ్రమైన ముప్పుగా పరిణమించిందని, ఇప్పటికే వర్షపాత - మిగతా3లో

## యూపీ, ఉత్తరాఖండ్‌లో బీజేపీ వ్యూహం

- యోగి ఆదిత్యనాథ్, పుష్కర్ సింగ్ ధామికే మళ్లీ పగ్గాలు!
- యూపీ, ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ నాయకత్వంపై స్పష్టత
- యోగి ఆదిత్యనాథ్, పుష్కర్ సింగ్ ధామి సారథ్యంలోనే బరిలోకి
- నాయకత్వ మార్పు ఉంటుందన్న ఊహాగానాలకు చెక్ పెట్టిన అధిష్ఠానం
- లోక్‌సభ ఫలితాల తర్వాత యూపీ నాయకత్వంపై ప్రత్యేక దృష్టి
- త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుందని సమాచారం



## హనుమకొండలో ఐటీ టవర్స్



- శుభవార్త చెప్పిన మంత్రి శ్రీధర్ బాబు
- హనుమకొండ ప్రజలకు మంత్రి శ్రీధర్ బాబు శుభవార్త
- హన్మకొండలో ఐటీ టవర్స్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటన
- తాజాగా హనుమకొండలో మంత్రి పర్యటించారు
- ఈ సందర్భంగా టీ స్టాల్ దగ్గర టీ తాగుతూ యువకులతో ముచ్చట

హైదరాబాద్

ఫిట్‌నెస్‌పై అవగాహన కల్పించడంతో పాటు మత్తుకు దూరంగా ఉండాలని పిలుపునిస్తూ హనుమకొండలో నిర్వహించిన మారథాన్‌లో ఓరుగల్లు ప్రజలు వేల సంఖ్యలో పాల్గొన్నారు. నాయిని విశాల్ ట్రస్ట్ ఛైర్మన్ మీూా నాయిని రాజేందర్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన ఈ మారథాన్‌లో మంత్రి శ్రీధర్ బాబు, పలువురు ముఖ్యనేతలు పాల్గొన్నారు. యువతతో కలిసి రన్నింగ్‌లో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు.. బాలసముద్రంలో ఓ టీస్టాల్ వద్ద ఆగి సరదాగా గడిపారు. టీ తాగుతూ సెల్ఫీలు దిగి సండి చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు - మిగతా3లో



## బలూచిస్థాన్‌లో ఉద్రిక్తత

- బలూచిస్థాన్‌లో 20 మంది పోలీస్ రిక్రూట్‌లను అపహరించిన సాయుధులు
- ఇది బలోచ్ వేర్పాటువాదుల పనేనని అనుమానం
- రాష్ట్రంలో బలవంతపు అదృశ్యాలు, కస్టడీ మరణాలపై తీవ్ర ఆరోపణలు
- పాక్ భద్రతా బలగాల ఆధీనంలో పలువురు టీచర్ల మృతి చెందినట్లు ఆరోపణలు
- మస్తుంగ్ జిల్లాలో గాలింపు చర్యలు ముమ్మరం చేసిన పాక్ సైన్యం

## బ్యారేజీల మరమ్మతుపై తర్జనభర్జన!

- కాళేశ్వరం బ్యారేజీల మరమ్మతులు
- పాత గుత్తేదారులకే ఇవ్వాలా?
- కొత్త టెండర్‌ని పిలవాలా?
- కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతుల అంశంలో అధికారులు తర్జనభర్జనలు
- తొలుత రూ.2500 కోట్ల ఖర్చువతుందని తొలుత అంచనా
- అయితే ఇంకా ఎక్కువే వ్యయమయ్యే అవకాశముందని ప్రస్తుతం భావిస్తున్నారు



హైదరాబాద్

కాళేశ్వరం బ్యారేజీల మరమ్మతుల పనులు పాత గుత్తేదారులకే ఇవ్వాలా? లేక టెండర్ ప్రక్రియ ద్వారా అప్పగించాలా? అన్నదానిపై నీటిపారుదల శాఖ తర్జనభర్జనలు పడుతోంది. ఓ వైపు పాత గుత్తేదారులతో చర్చలు జరుపుతున్నా, మరోవైపు మంత్రివర్గం ఎలాంటి నిర్ణయం తీసుకొంటుందో అన్న ఆందోళనలో ఉంది. మేడిగడ్డ పునరుద్ధరణతో సహా మూడు బ్యారేజీల మరమ్మతులకు సుమారు రూ.2500 కోట్లు వ్యయమయ్యే అవకాశం ఉందని మొదట తాత్కాలికంగా అంచనా వేసినా, తాజాగా ఇంకా ఎక్కువ కావొచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రాజెక్టు మరమ్మతులకు సంబంధించి డిజైన్లు, డ్రాయింగ్స్ పూర్తయితే కానీ అంచనాలపై స్పష్టత వచ్చే అవకాశం లేదు. తాజా ధరలతో అంచనాలు తయారు చేయాల్సి ఉంది. కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణ అంచనా ఖర్చులో 50–60 శాతానికి పైగా ఖర్చయ్యే పునరుద్ధరణ పనులను టెండర్? లేకుండా నామినేషన్?పై ఇస్తే వచ్చే సమస్యలను కూడా నీటిపారుదల శాఖ పరిశీలిస్తోంది. పైగా సిఫార్సుల ప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉన్న, ప్రభుత్వంపై కోర్టుకెళ్లిన వారికి ఇస్తే ఏమైనా ఇబ్బందులు వస్తాయా అని కూడా - మిగతా3లో



## ఆన్‌లైన్ గేమింగ్ ముఠా గుట్టురట్టు

- హైదరాబాద్‌లోనూ ఈడీ మెరుపుదాడులు...
- హైదరాబాద్ సహా ఐదు నగరాల్లో ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠాలపై ఈడీ దాడులు
- అక్టోబర్ 13న 20 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించిన అధికారులు
- దుబాయ్ కేంద్రంగా బెట్టింగ్ సిండికేట్ కార్యకలాపాలు సాగుతున్నట్లు గుర్తింపు
- షెల్ కంపెనీలు, క్రిప్టో కరెన్సీ ద్వారా నిధులను విదేశాలకు తరలిస్తున్నట్లు వెల్లడి
- కేసుతో సంబంధం ఉన్న పలు బ్యాంకు ఖాతాలను స్తంభింపజేసిన ఈడీ

# న్యాయం కోసం నిలబడండి

న్యాయవిద్య పూర్తి చేసుకుని వృత్తిలోకి అడుగుపెడుతున్న విద్యార్థులపై దేశం ఎన్నో ఆశలు పెట్టుకుందని భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) సూర్యకాంత్ అన్నారు. న్యాయం కోసం ధైర్యంగా నిలబడాలని, వ్యక్తుల స్వేచ్ఛను కాపాడాలని సూచించారు. వృత్తిలో నిజాయతీగా ఉంటూ రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. శనివారం కర్ణాటక బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ 34వ స్నాతకోత్సవంలో సీజేఐ పాల్గొని మాట్లాడారు. న్యాయవిద్య అంటే చట్టాలను చదివి తెలుసుకోవడం మాత్రమే కాదని చెప్పారు. విభిన్న అభిప్రాయాలను అర్థం చేసుకోవడం, సమాజానికి సేవ చేయడం కూడా అందులో భాగమని వివరించారు. న్యాయవిద్య పూర్తి చేసుకున్న విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూనే, వారి నుంచి ఎన్నో ఆశిస్తున్నానని సూర్యకాంత్ అన్నారు. చట్టాలపై అవగాహన ఉండటంతో పాటు, న్యాయం కోసం నిలబడే ధైర్యం కూడా న్యాయవాదులకు ఉండాలని చెప్పారు. తమ సమస్యలను చెప్పుకోలేని వారి మాటలను కూడా ఓపికగా వినాలని సూచించారు. న్యాయవృత్తి అంత సులభమైనది కాదని సీజేఐ అన్నారు. చట్టాలు, గత తీర్పులపై పట్టు సాధించడంతో పాటు, సరైన విషయాల కోసం ధైర్యంగా పోరాడాలని చెప్పారు. ఇతరుల బాధలను అర్థం చేసుకునే గుణం కూడా ఉండాలని సూచించారు. వృత్తిలో సౌలభ్యం కోసం తమ సూత్రాలను పక్కన పెట్టకూడదని, సులభమైన మార్గాల కోసం తప్పు నిర్ణయాలు తీసుకోకూడదని విద్యార్థులకు సూచించారు. చదువుకున్న విద్యాసంస్థలో నేర్చుకున్న విలువలను జీవితాంతం గుర్తుంచుకోవాలని చెప్పారు. న్యాయవాద వృత్తి ద్వారా సమాజంలో ఎన్నో మార్పులు తీసుకురావచ్చని సూర్యకాంత్ తెలిపారు. అన్యాయానికి గురైన వారికి న్యాయం చేయడం, వ్యక్తుల



స్వేచ్ఛను కాపాడటం, రాజ్యాంగాన్ని గౌరవించడం ద్వారా ఎంతో సంతృప్తి పొందవచ్చని అన్నారు. విద్యార్థులు న్యాయవాదులుగా తమ బాధ్యతలను నిర్వర్తించడానికే పరిమితం కాకూడదని సీజేఐ సూచించారు. దేశానికి, సమాజానికి కూడా తమ వంతు సేవ చేయాలని పిలుపునిచ్చారు. న్యాయవిద్య పూర్తి చేసుకుని బయటకు వెళు న్న విద్యార్థులు కేవలం చట్టపరమైన విషయాల్లోనే కాకుండా, ప్రజల్లో ఆశలు నింపే వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. "న్యాయవాద వృత్తి పిరికివారి కోసం కాదు. చట్టాలు, న్యాయస్థానలు గతంలో ఇచ్చిన తీర్పులపై పట్టు ఉండడం మాత్రమే సరిపోదు. న్యాయమైన దానిని సమర్థించే ధైర్యం, నిజాయితీ ఉండాలి. న్యాయవాదులకు మేధస్సు ఉంటే సరిపోదు. నిష్పాక్షికత కూడా అవసరం. ఇతరుల వాదనలు వినాలి. ఎదుటి వ్యక్తి గౌరవాన్ని కించపరచకుండానే వారితో విభేదించగలగాలి. నైతిక బాధ్యత కలిగి ఉండాలి. అంతేకాదు ఎంతటి ఒత్తిడినైనా తట్టుకొని స్థిరంగా నిలబడగలగాలి. వృత్తి జీవితంలో ఎక్కడా రాజీపడకూడదు. విలువలకు కట్టుబడి ఉండాలి. నిజాయితీగా ఉంటేనే ఈ వృత్తిలో కీర్తి సుస్థిరంగా ఉంటుంది. రాజీపడాలనే ఆలోచనలు, ప్రలోభాలు, స్వప్రయోజనాలను విడిచిపెట్టాలి. ఒకవేళ అలాంటి సందర్భాలు ఎదురైతే లా కాలేజీల్లో నేర్పిన జ్ఞానాన్నే మీ దిక్సూచిగా చేసుకొని, మీరు ఇక్కడ నేర్చుకున్న విలువలకు కట్టుబడి ఉంటాలి. మీరు ఈ విద్యాలయం నుంచి బయటకు వెళ్తున్నప్పుడు, కేవలం ఒక వృత్తిలోకి వెళ్లడం లేదు. స్వయంప్రతిపత్తికి సంరక్షకులుగా, ప్రజల సేవకులుగా వెళు న్నారు. చట్టం మీ సహనాన్ని, నైతికతను పరీక్షిస్తుంది. కానీ తప్పులను సరిదిద్దడం, స్వేచ్ఛను పరిరక్షించడం, రాజ్యాంగాన్ని నిలబెట్టడం మొదలైనవి మీకు సంతృప్తిని అందిస్తాయి."

**ఆ విద్యార్థినికి నివాళులు**

ఈ స్నాతకోత్సవంలో దివంగత ఊర్వశి కృష్ణత్రాకు సీజేఐ సూర్యకాంత్ నివాళులు అర్పించారు. ఆమె తన ఎల్ఎల్బీ గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ పొందడానికి ముందే మరణించారు. "ఆమె ఈ రోజు ఇక్కడ ఉండి ఉంటే, ఈ డిగ్రీని అందుకుంటూ, తను సాధించిన డిగ్రీ గురించి తన సహచరులతో పంచుకునేది" అంటూ ఆమె కుటుంబ సభ్యులకు, స్నేహితులకు సీజేఐ తన సంతాపం తెలియజేశారు. గ్రాడ్యుయేట్లను తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు, అధ్యాపకులు, సిబ్బంది పాత్రను ఈ సందర్భంగా సీజేఐ గుర్తుచేశారు. విద్యార్థుల విజయాలు వారి కుటుంబాల త్యాగాలు, మద్దతు, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వాన్ని ప్రతిబింబిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. "మీరు ఈ ప్రపంచంలోకి అడుగుపెడు తున్నప్పుడు, దేశం మిమ్మల్ని కేవలం న్యాయవాదులుగానే కాకుండా, ఆశాకిరణాలుగా చూస్తుంది. అందువల్ల మీ వృత్తి జీవితంగా ఉజ్వలంగా, మీ ప్రయత్నాలు ప్రభావవంతంగా, మీ సేవలు శాశ్వతంగా నిలవాలని నేను ఆశిస్తున్నాను" అని అన్నారు.

# నిలకడగా అద్వానీ ఆరోగ్యం
## హెల్త్ బులిటెన్ విడుదల చేసిన ఆసుపత్రి

ఛాతీ ఇన్ఫెక్షన్తో ఆసుపత్రిలో చేరిన బీజేపీ అగ్రనేత, మాజీ ఉపప్రధానమంత్రి ఎల్?కే అద్వానీ ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని దిల్లీలోని ఇంద్రప్రస్థ అపోలో ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి. ప్రత్యేక వైద్య బృందం పర్యవేక్షణలో ఆయనకు చికిత్స అందిస్తున్నామని తెలిపాయి. శుక్రవారం రాత్రి తీవ్ర అస్వస్థకు గురైన అద్వానీని ఆసుపత్రికి తీసుకొచ్చినట్లు ఆయన కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. అయితే, ప్రస్తుతం ఆయన న్యూరాలజీ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ వినీత్ సూరి పర్యవేక్షణలో చికిత్స తీసుకుంటున్నారని ఆసుపత్రి ఒక ప్రకటనలో తెలిపింది.

98 ఏళ్ల వయసున్న అద్వానీ గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈ ఏడాది మేలో కూడా వయో సంబంధిత సమస్యలతో ఆయన ఇదే ఆసుపత్రిలో చేరారు. అప్పట్లో కొన్ని రోజుల పాటు వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొంది డిశ్చార్జి అయ్యారు. ఇటీవలే ప్రధాని నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజా సేవను పూర్తి చేసుకున్న సందర్భంగా అద్వానీ నివాసానికి వెళ్లి ఆశీర్వాదాలు తీసుకున్నారు. మోదీతో అప్యాయంగా మాట్లాడిన అద్వానీ కొద్ది రోజుల వ్యవధిలోనే మళ్లీ ఆసుపత్రిలో చేరారు. అయితే, అద్వానీ హెల్త్? కండీషన్? గురించి తెలుసుకున్న పలువురు రాజకీయ నేతలు, ఆయన అభిమానులు అద్వానీ త్వరగా కోలుకోవాలని, పూర్తి ఆరోగ్యంగా తిరిగి రావాలని ఆకాంక్షిస్తున్నారు.

**బీజేపీ వ్యవస్థాపక నేతల్లో ఒకరు**

ఎల్కే అద్వానీ పూర్తి పేరు లాల్కృష్ణ అద్వానీ. దేశ



రాజకీయాల్లో సుదీర్ఘకాలం పాటు కీలక పాత్ర పోషించారు. అంతేకాదు, కేంద్రంలో పలు కీలక బాధ్యతలు నిర్వర్తించారు. అలాగే, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) చరిత్రలోనే అత్యంత ప్రముఖమైన అగ్ర నాయకుల్లో ఒకరిగా నిలిచారు. ప్రారంభంలో ఒక చిన్న రాజకీయ శక్తిగా ఉన్న బీజేపీని, దేశంలోనే అధికార పీఠాన్ని కైవసం చేసుకునే స్థాయికి చేర్చడంలో ఆయన పోషించిన పాత్ర కీలకం.

1927 నవంబర్ 8న ఉమ్మడి భారతదేశంలోని కరాచీ (ప్రస్తుతం పాకిస్థాన్?లో ఉంది) నగరంలో జన్మించిన అద్వానీ, చిన్న వయసులోనే దేశ విభజన తర్వాత భారతదేశానికి వలస వచ్చారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ూూ) ద్వారా ప్రజా జీవితంలోకి అడుగుపెట్టి నిబద్ధత గల నాయకుడిగా ఎదిగారు. దేశవ్యాప్తంగా పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని క్షేత్రస్థాయి వరకు బలోపేతం చేయడంలో అద్వానీ కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా 1990లో ఆయన చేపట్టిన దేశవ్యాప్త రామ రథయాత్ర భారత రాజకీయాల్లోనే ఒక చరిత్రాత్మక మలుపుగా నిలిచింది. అంతేకాదు, బీజేపీ రాజకీయ ప్రాబల్యాన్ని విస్తరించడంలో సహాయపడింది. అలా బీజేపీ చరిత్రలోనే అత్యంత ప్రముఖ నాయకుల్లో ఒకరిగా నిలిచారు.

**ఉపప్రధానిగా భాద్యతలు చేపట్టి**

అలాగే, పరిపాలనా రంగంలోనూ అద్వానీ తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్నారు. 2002 నుంచి 2004 వరకు అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయ్ నేతృత్వంలోని ప్రభుత్వంలో భారతదేశ ఉప ప్రధానమంత్రిగా అద్వానీ సేవలు అందించారు. తన రాజకీయ జీవితంలో ఆయన కేంద్ర హోం వ్యవహారాలతో సహా పలు కీలక బాధ్యతలు చేపట్టి, శాంతిభద్రతల పరిరక్షణలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

**భారత రత్న, పద్మ విభూషణ్ పురస్కారాలు**

భారత ప్రజా జీవితానికి, దేశ ప్రగతికి అద్వానీ చేసిన అసాధారణ సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం, దేశ అత్యున్నత పురస్కారాలతో ఆయన్ను సత్కరించింది. 2024వ సంవత్సరంలో దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'భారత రత్న'ను ప్రదానం చేసింది. అంతకుముందు, 2015లో ఆయనకు దేశ రెండో అత్యున్నత పౌర పురస్కారమైన 'పద్మ విభూషణ్' వరించింది. ప్రస్తుతం ఆయన బీజేపీలో ఒక సీనియర్? నాయకుడిగా, పార్టీ రాజకీయ చరిత్రలో కీలక వ్యక్తిగా కొనసాగుతున్నారు.

# సీఆర్పీఎఫ్ జవాన్లకు గుడ్ న్యూస్

కేంద్ర రిజర్వ్ పోలీస్ బలగం (సీఆర్పీఎఫ్) జవాన్ల పదోన్నతుల్లో నెలకొన్న తీవ్ర జాప్యాన్ని నివారించేందుకు ఒక కీలక ప్రతిపాదనను సిద్ధం చేసింది. సుమారు మూడు దశాబ్దాల క్రితం రద్దు చేసిన 'లాన్స్ నాయక్', 'నాయక్' ర్యాంకులను తిరిగి ప్రవేశపెట్టాలని యోచిస్తోంది. ఈ నిర్ణయం అమల్లోకి వస్తే, కానిస్టేబుల్ స్థాయి నుంచి పదోన్నతుల కోసం ఏళ్ల తరబడి నిరీక్షిస్తున్న లక్షలాది మంది సిబ్బందికి లబ్ధి చేకూరనుంది. ఈ ప్రతిపాదనపై సిబ్బంది అభిప్రాయాలను సేకరించేందుకు సీఆర్పీఎఫ్ ప్రధాన కార్యాలయం తక్షణ చర్యలు చేపట్టింది. కేవలం రెండు రోజుల్లో వ్యవధిలో దేశవ్యాప్తంగా ఉన్న అన్ని యూనిట్లలో 'సైనిక్ సమ్మేళన్'లు నిర్వహించి, జవాన్ల ఫీడ్బ్యాక్ సేకరించాలని ఆదేశాలు జారీ చేసింది. దాదాపు 3.25 లక్షల మంది సిబ్బంది కలిగిన సీఆర్పీఎఫ్లో ఈ ప్రతిపాదనపై ప్రస్తుతం విస్తృతస్థాయిలో చర్చ జరుగుతోంది. ప్రస్తుతం సీఆర్పీఎఫ్లో ఒక కానిస్టేబుల్ తన మొదటి పదోన్నతిని (హెడ్ కానిస్టేబుల్గా) అందుకోవడానికి సగటున 22 నుంచి 25 ఏళ్ల సమయం పడుతోంది. ఈ సుదీర్ఘ నిరీక్షణ సిబ్బందిలో నైరాశ్యం నింపుతోందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో, కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ హోదాల మధ్య లాన్స్ నాయక్, నాయక్ అనే రెండు అదనపు ర్యాంకులను సృష్టించడం ద్వారా ఈ సమస్యను అధిగమించవచ్చని అధికారులు భావిస్తున్నారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు 1997లో ఈ ర్యాంకులను రద్దు చేసి, వాటిని కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ హోదాల్లో విలీనం చేశారు. అయితే, భారత సైన్యంలో ఈ ర్యాంకులు ఇప్పటికీ కొనసాగుతుండటం గమనార్హం. ఈ ఏడాది చివరి నాటికి



సైన్యంలో నాలుగేళ్ల సేవలు పూర్తిచేసుకుని మొదటి బ్యాచ్ అగ్నివీరులు పదవీ విరమణ చేయనున్నారు. వీరు కేంద్ర సాయుధ బలగాల్లో చేరేందుకు అర్హత కలిగి ఉంటారు. ఈ తరుణంలో సీఆర్పీఎఫ్లో పదోన్నతులు వేగంగా లభిస్తాయనే భరోసా కల్పించడం ద్వారా, నైపుణ్యం గల అగ్నివీరులను పెద్ద సంఖ్యలో ఆకర్షించవచ్చని బలగం భావిస్తోంది. అయితే, ఈ ప్రతిపాదనపై మిశ్రమ స్పందనలు వ్యక్తమవుతున్నాయి. నిర్ణీత కాల పరిమితిలో పదోన్నతులు కల్పిస్తేనే ఈ సంస్కరణలకు నిజమైన ఫలితం ఉంటుందని పారామిలిటరీ మాజీ సిబ్బంది సంఘం నేత ఒకరు అభిప్రాయపడ్డారు. అదే సమయంలో, కొత్త ర్యాంకుల వల్ల బెటాలియన్ క్రమశిక్షణకు, ఆపరేషనల్ విధులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాల్సిన అవసరం ఉందని ఓ సీనియర్ కమాండెంట్ పేర్కొన్నారు. మొత్తానికి, సిబ్బంది నైతిక స్థైర్యాన్ని పెంపొందించడంతో పాటు, అగ్నివీరుల చేరికకు మార్గం సుగమం చేసే లక్ష్యంతో సీఆర్పీఎఫ్ ఈ ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్తోంది.

## యూపీ, ఉత్తరాఖండ్లో బీజేపీ వ్యూహం..



రానున్న ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బీజేపీ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ రెండు రాష్ట్రాల్లోనూ ప్రస్తుత ముఖ్యమంత్రులు యోగి ఆదిత్యనాథ్, పుష్కర్ సింగ్ ధామి నేతృత్వంలోనే పార్టీ ఎన్నికల బరిలోకి దిగాలని నిశ్చయించినట్లు తెలుస్తోంది. దీనిపై త్వరలోనే బీజేపీ కేంద్ర నాయకత్వం నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఈ నిర్ణయం రాజకీయంగా అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్లో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నేతృత్వానికి, ఢిల్లీలోని కేంద్ర నాయకత్వానికి మధ్య సమన్వయ లోపం, విభేదాలు ఉన్నాయని ప్రధాన ప్రతిపక్షమైన సమాజ్వాదీ పార్టీ గత కొంతకాలంగా విమర్శలు చేస్తోంది. ఈ నేపథ్యంలో, యోగి నాయకత్వంలోనే ఎన్నికలకు వెళ్లాలని బీజేపీ అధిష్ఠానం నిర్ణయించడం ద్వారా, పార్టీలో ఎలాంటి విభేదాలు లేవని, ప్రస్తుత నాయకత్వంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని బలమైన సంకేతాలను పంపినట్లయింది. 2017 ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 403 స్థానాలకు గాను 300కు పైగా సీట్లు సాధించి బీజేపీ ప్రభంజనం సృష్టించగా, యోగి ఆదిత్యనాథ్ ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టారు. ఆ తర్వాత 2022 ఎన్నికల్లోనూ 255 స్థానాలతో బీజేపీ తన అధికారాన్ని నిలబెట్టుకుంది. అయితే, ఇటీవలి 2024 లోక్సభ ఎన్నికల్లో యూపీలో బీజేపీ ప్రదర్శన కొంత నిరాశపరిచింది. 2019లో 62 ఎంపీ స్థానాలను కైవసం చేసుకున్న పార్టీ, ఈసారి కేవలం 33 స్థానాలకే పరిమితమైంది. ఈ ఫలితాల అనంతరం రాష్ట్ర నాయకత్వం మార్పుపై చర్చలు జరిగినప్పటికీ, అధిష్ఠానం మాత్రం యోగి వైపే మొగ్గు చూపడం గమనార్హం. మరోవైపు, ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామికి పార్టీ అధిష్ఠానం నుంచి పూర్తిస్థాయి మద్దతు లభించింది. 2021 నుంచి ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న ఆయన, 2022 అసెంబ్లీ ఎన్నికల్లో 47 స్థానాలతో పార్టీని విజయతీరాలకు చేర్చారు. వీటికి తోడు, 2024 లోక్సభ ఎన్నికల్లోనూ రాష్ట్రంలోని మొత్తం ఐదు స్థానాలను బీజేపీ వరుసగా మూడోసారి క్లీన్స్వీప్ చేసింది. ఈ వరుస విజయాలు ధామి నాయకత్వాన్ని పార్టీలో మరింత సుస్థిరం చేశాయి. తాజా నిర్ణయాలతో రెండు కీలక రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల నాటికి నాయకత్వంపై నెలకొన్న సందిగ్ధతకు బీజేపీ అధిష్ఠానం తెరదించింది. ముందుగానే నాయకత్వ ముఖచిత్రాలను ప్రకటించడం ద్వారా పార్టీ శ్రేణుల్లో స్పష్టతనిస్తూ, ఎన్నికల ప్రచారంలోకి దూసుకెళ్లేందుకు బీజేపీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది.

## ఆన్లైన్ గేమింగ్ ముఠా గుట్టురట్టు

ఆన్లైన్ బెట్టింగ్, గేమింగ్, సైబర్ ఫ్రాడ్ సిండికేట్పై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మరోసారి ఉక్కుపాదం మోపింది. హైదరాబాద్, ముంబై, పుణే, మెహసానా, సూరత్ నగరాల్లోని 20 ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించింది. ఈ సోదాల్లో మనీలాండరింగ్కు సంబంధించిన కీలక సమాచారాన్ని గుర్తించినట్లు ఈడీ అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 13న నిర్వహించిన ఈ తనిఖీల్లో కీలక పత్రాలు, డిజిటల్ పరికరాలు, ఇతర సాక్ష్యాధారాలను స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ వెల్లడించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (ూమీూ) కింద, ఈ కేసుతో సంబంధం ఉన్న పలు సంస్థలు, వ్యక్తుల బ్యాంకు ఖాతాలను స్తంభింపజేసినట్లు పేర్కొంది. "ఆల్ ప్యానెల్ ఎక్స్ఛేంజ్", "వీ+వీ91" అనే ఆన్లైన్ గేమింగ్, బెట్టింగ్ ప్లాట్ఫామ్ల ద్వారా ప్రజల నుంచి డబ్బు డిపాజిట్ చేయించుకుని మోసం చేశారన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ ఈ దర్యాప్తు చేపట్టింది. ఈ కేసులో భాగంగా గతంలో పుణె, ముంబై, బెంగళూరు నగరాల్లో సోదాలు జరిపిన అధికారులు, ఎడ్సమ్ ఫిన్టెక్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు రామ్ యూ రాంధానిని అరెస్టు చేశారు. ప్రస్తుతం అతను జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నాడు. బాధితుల నుంచి సేకరించిన నిధులను రాంధానికి చెందిన పుణె సంస్థ బ్యాంకు ఖాతాల్లోకి మళ్లించినట్లు దర్యాప్తులో తేలింది. రాంధాని సంస్థ "ఐపైసా" (ఖూఱఅఖ) అనే ప్రత్యేక పేమెంట్ ప్లాట్ఫామ్ను సృష్టించి, దాని ద్వారా ఆన్లైన్ బెట్టింగ్ ఆపరేటర్ల కోసం 200కు పైగా షెల్ కంపెనీలను ఏర్పాటు చేసి, వాటి ద్వారా లావాదేవీలు నడిపినట్లు ఈడీ గుర్తించింది. ఈ బెట్టింగ్ సిండికేట్ కార్యకలాపాలు దుబాయ్ కేంద్రంగా సాగుతున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ అక్రమ లావాదేవీలకు, నిధుల మళ్లింపునకు కొన్ని సహకార బ్యాంకులు కూడా సహకరించినట్లు ఈడీ అనుమానిస్తోంది. ఆన్లైన్ బెట్టింగ్ ద్వారా సంపాదించిన డబ్బును మూడు మార్గాల్లో దేశం దాటించినట్లు గుర్తించారు. వాణిజ్య లావాదేవీల ముసుగులో ఓవర్ ఇన్వాయిసింగ్ ద్వారా, ఏపీఎంసీ యూనిట్ల పేరుతో తెరిచిన మ్యూల్ ఖాతాల నుంచి నగదు విత్డ్రా చేయడం ద్వారా, చివరిగా క్రిప్టో కరెన్సీ రూపంలోకి మార్చి విదేశాలకు తరలించినట్లు ఈడీ దర్యాప్తులో తేలింది.

## బలూచిస్థాన్లో ఉద్రిక్తత:
## 20 మంది పోలీసుల కిడ్నాప్



పాకిస్థాన్లోని బలూచిస్థాన్ ప్రావిన్స్లో మరోసారి తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బలోచ్ వేర్పాటువాదులుగా అనుమానిస్తున్న కొందరు సాయుధులు, శిక్షణలో ఉన్న 20 మంది పోలీసు సిబ్బందిని అపహరించారు. శుక్రవారం సాయంత్రం మస్తుంగ్ జిల్లాలోని గోర్గినా ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. కలాత్ రిక్రూట్ ట్రైనింగ్ సెంటర్ నుంచి సెలవుపై తమ స్వగ్రామాలకు వెళుతున్న పోలీస్ రిక్రూట్లు ప్రయాణిస్తున్న వ్యాన్ను సాయుధులు అడ్డగించి, వారిని కిడ్నాప్ చేశారు. ఈ ఘటనతో అప్రమత్తమైన పాకిస్థాన్ భద్రతా బలగాలు, అపహరణకు గురైన పోలీసుల ఆచూకీ కోసం భారీ గాలింపు చర్యలు చేపట్టాయి. మస్తుంగ్ జిల్లా వ్యాప్తంగా చెక్పోస్టులు ఏర్పాటు చేసి భద్రతను కట్టుదిట్టం చేశాయి. ఇదే క్రమంలో, టర్బత్ సమీపంలో కొన్ని సరుకు రవాణా ట్రక్కులకు కూడా బలోచ్ వేర్పాటువాదులు నిప్పుపెట్టినట్లు సమాచారం. ఈ ఘటనలపై దర్యాప్తు కొనసాగుతోంది.

**తెరపైకి కస్టడీ మరణాల ఆరోపణలు**

ఈ దాడుల నేపథ్యంలో, బలూచిస్థాన్లో సుదీర్ఘ కాలంగా పాక్ భద్రతా దళాలపై వస్తున్న బలవంతపు అదృశ్యాలు, కస్టడీ మరణాల ఆరోపణలు మరోసారి చర్చనీయాంశమయ్యాయి. ఇటీవలే, పర్వేజ్ అనే పాఠశాల ఉపాధ్యాయుడి మృతదేహం పాస్నిలో లభ్యమైంది. అంతకు ఒకరోజు ముందు, కుటుంబ సభ్యుల సమక్షంలోనే పాక్ భద్రతా దళాలు అతన్ని అదుపులోకి తీసుకున్నాయని 'ది బలూచిస్థాన్ పోస్ట్' కథనం ప్రచురించింది. పర్వేజ్ అరెస్టు, మరణంపై పాక్ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఈ ఏడాది ఇలాంటి ఘటనలు పెరిగాయని మానవ హక్కుల సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఆగస్టులో, పంజ్గూర్కు చెందిన హాతిమ్ బలోచ్ అనే మరో ఉపాధ్యాయుడిని గుర్తుతెలియని వ్యక్తులు అపహరించగా, కొన్ని వారాల తర్వాత ఆయన మృతదేహం లభ్యమైంది. అదేవిధంగా, గత ఏడాది అక్టోబర్లో పాక్ బలగాలు అదుపులోకి తీసుకున్న అయాజ్ బలోచ్ అనే ఉపాధ్యాయుడి మృతదేహం ఈ ఏడాది జనవరిలో లభించింది.

**నివేదికలో సంచలన విషయాలు**

'బలోచ్ యక్జెహతీ కమిటీ (బీవైసీ)' విడుదల చేసిన నివేదిక ప్రకారం, 2026 జనవరి నుంచి జూన్ వరకు బలూచిస్థాన్లో 507 బలవంతపు అదృశ్యాలు నమోదయ్యాయి. వీరిలో 135 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, పరిశోధకులు ఉండటం గమనార్హం. వీరిలో 32 మంది కస్టడీలోనే మరణించారని ఆ సంస్థ ఆరోపించింది. తాజాగా కిడ్నాప్ ఘటన జరిగిన మస్తుంగ్ జిల్లాలోనే అక్టోబర్ 9న ఓ ఇంటిపై డ్రోన్ దాడి జరగగా ఇద్దరు పౌరులు గాయపడ్డారు. జనవాసాలపై పాక్ సైన్యం డ్రోన్లు, ఫైటర్ జెట్లతో దాడులు చేస్తూ పౌరుల ప్రాణాలకు ముప్పు కలిగిస్తోందని బీవైసీ ఆరోపించింది. ఒకవైపు వేర్పాటువాదుల దాడులు, మరోవైపు భద్రతా దళాలపై వస్తున్న తీవ్ర ఆరోపణలతో బలూచిస్థాన్లో సామాన్య పౌరుల భద్రత ప్రశ్నార్థకంగా మారింది.

# ఫిబ్రవరి నెలలోనే వేసవి పరిస్థితులు

-మొదటిపేజీ తరువాయి
లోటు నమోదవుతుండగా, వెచ్చని శీతాకాలంతో రబీ పంటలపై తీవ్ర ఒత్తిడి పడే అవకాశం ఉందని తెలిపింది. నేలలో తేమ తగ్గడం, భూగర్భ జలాలు పడిపోవడం, రిజర్వాయర్లలో నీరు అడుగంటిపోవడం కారణంగా రాబోయే రబీ పంటలతో పాటు ఆ తర్వాత వచ్చే వేసవి పంటలకు కూడా ముప్పు వాటిల్లుతుందని పేర్కొంది. అయితే ఇప్పటికే వరి, చెరకు, పత్తి వంటి పంటల సాగులో గణనీయంగా లోటు కనిపిస్తోంది.

**అత్యంత వేడి నెలగా ఆగస్టు 2026**
'భారత్‌పై ఎల్‌నినో ముప్పేట ముప్పు' పేరిట క్లైమేట్ ట్రెండ్స్ సంస్థ అధ్యయన నివేదికను శుక్రవారం విడుదల చేసింది. ఇందులో ఎల్‌నినోకు తోడుగా వాతావరణ మార్పులు, గ్లోబల్ వార్మింగ్ కలిసి ఉష్ణోగ్రతలను గణనీయంగా పెంచడంతోపాటు నీటి సంక్షోభం మరింత తీవ్రంగా మారే అవకాశం ఉందని హెచ్చరించింది. 2024లో నమోదైన రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలను 2026–27 ఏడాది తిరిగి రాస్తుందని తెలిపింది. ఈ ఏడాది చివరి నాటికి ఎల్?నినో గరిష్ఠ స్థాయికి చేరుకుంటుందని, దీని ప్రభావం 2027లోనూ కొనసాగుతుందని నివేదిక వెల్లడించింది. అంతేకాకుండా 1901 తర్వాత 2026 ఆగస్టు అత్యంత వేడి నెలగా నిలిచిందని పేర్కొంది.

**దేశంలో 44 శాతం జిల్లాల్లో అత్యంత లోటు వర్షాలు**
నైరుతి రుతుపవనాలు గత పదేళ్లలో ఎన్నడూ లేనంత బలహీనంగా ఉన్నాయి. దీంతో 13 శాతం లోటు వర్షపాతం నమోదైంది. ఇక దేశవ్యాప్తంగా 44 శాతం జిల్లాల్లో అత్యంత లోటు ఏర్పడింది. వర్షాభావంతోపాటు సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదు కావడం వల్ల వడగాల్పుల తీవ్రత పెరుగుతోంది. ఈ అధిక ఉష్ణోగ్రతలు మానవుల ఆరోగ్యం, పర్యావరణంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, రాజస్థాన్, మహారాష్ట్రలో కరవు పరిస్థితులు తలెత్తాయి.
ఎల్‌నినోతో వరి, గోధుమ, పత్తి, చెరకు వంటి పంటలపైనే కాకుండా జలవిద్యుత్ ఉత్పత్తికి కూడా తీవ్ర అంతరాయం కలుగుతోంది. వ్యవసాయ మంత్రిత్వ శాఖ 2026–27 సంవత్సరానికి ఆహార ధాన్యాల ఉత్పత్తి లక్ష్యాన్ని 373.93 మిలియన్ టన్నులుగా నిర్ణయించింది. ఇది ముందు సంవత్సరంతో పోలిస్తే 2.63 మిలియన్ టన్నులు తక్కువ.



**1901 తర్వాత అత్యంత తీవ్రంగా**
ఎల్‌నినోతో దేశంలో వర్షపాతంపై ప్రధానంగా ఆధారపడే దక్షిణ ద్వీపకల్పం, తూర్పు–ఈశాన్య ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. తూర్పు–ఈశాన్య ప్రాంతాల్లో 1901 తర్వాత అత్యంత కనిష్ఠ వర్షపాతం నమోదైంది. గత పదేళ్లలో తొమ్మిదేళ్లు ఈ ప్రాంతాల్లో ప్రతికూల వర్షపాత పరిస్థితులే ఉంటున్నాయి. ఇక దక్షిణ ద్వీపకల్పంలో సాధారణ వర్షపాతం 716 మిల్లీమీటర్లు కాగా 542 మిల్లీమీటర్లు మాత్రమే నమోదైంది. ఇది 1901 తర్వాత నమోదైన నాలుగో అత్యల్ప వర్షపాతం. ఈ ప్రాంతంలో 1918లో 435.8 మిల్లీమీటర్ల అత్యంత తక్కువ వర్షాపాతం నమోదైంది. ప్రస్తుతం తెలంగాణలో 18 శాతం, కర్ణాటకలో 30 శాతం, కేరళలో 28 శాతం, ఏపీలో 25 శాతం, తమిళనాడులో 20 శాతంగా వర్షపాత లోటు ఉంది. రాయలసీమ ప్రాంతంలో ఈ లోటు 40 శాతంకాగా కర్ణాటకలోని రామనగర జిల్లాలో ఏకంగా 91 శాతం లోటు నెలకొంది.

**ఈ మూడు పంటలపై అధిక ప్రభావం**
ఎల్‌నినో ప్రభావం ముఖ్యంగా మూడు పంటలపై తీవ్రంగా చూపుతోంది. తెలంగాణతో సహా పలు రాష్ట్రాల్లో సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గింది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో అక్టోబర్ 5 నాటికి అందిన గణాంకాల ప్రకారం వరి, చెరకు, పత్తి సాగు విస్తీర్ణం తగ్గింది. 2025–26 కంటే పప్పుధాన్యాలు, నూనెగింజల సాగు పెరిగింది. దీంతో తక్కువ వర్షపాతాన్ని తట్టుకోగల ప్రత్యామ్నాయ పంటలపై రైతులు మొగ్గు చూపారని తెలుస్తోంది. ముఖ్యంగా వరి సాగు విస్తీర్ణంలో భారీ తగ్గుదల నమోదైంది. తెలంగాణలో 4.26 లక్షల హెక్టార్లు తగ్గింది.

## ఎల్ నినో దెబ్బ.. అందని ద్రాక్షగా మారిన సీతాఫలం..

# మార్కెట్‌లో కనిపించని జాడ

శీతాకాలం ప్రారంభమైందంటే చాలు పల్లె గుట్టల్లో, రోడ్ల వెంట, మార్కెట్లలో సీతాఫలాలు కళకళలాడేవి. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. సీతాఫలం సామాన్యులకు అందని ద్రాక్షలా మారిపోయింది. చలికాలం మొదలై దాదాపు నెల కావస్తున్నా ఇంకా మార్కెట్లో సీతాఫలాల జాడ మాత్రం కనిపించడం లేదు. ఇందుకు ప్రధాన కారణం కాపు తగ్గిపోవడం. అవును, ఎల్‌నీనో ప్రభావంతో వర్షాలు లేక, అధిక ఉష్ణోగ్రతల కారణంగా చెట్లకు పట్టిన పూత పిందె దశకు కూడా రాకముందే వాడిపోతోంది.
దీనివల్ల దిగుబడి చాలా వరకు తగ్గిపోయింది. దానికి తోడు చాలా ప్రాంతాల్లో అభివృద్ధి పేరుతో సహజంగా పెరిగే చెట్లను నరికివేయడంతో సీతాఫలాల దిగుబడి మరింత పడిపోయింది. కొన్ని ప్రాంతాల్లో మాత్రమే సీతాఫలాల సాగు కొనసాగుతోంది. అయితే అక్కడి నుంచి మార్కెట్‌కు వచ్చే పండ్లకు కూడా డిమాండ్ భారీగా పెరిగిపోయింది. సరఫరా తగ్గి డిమాండ్ పెరగడంతో ప్రస్తుతం మార్కెట్లో సీతాఫలాల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. హైదరాబాద్‌లో ఒక్కో పండు నాణ్యతను బట్టి రూ.30 నుంచి రూ.50 వరకు పలుకుతోంది.



దీంతో సామాన్యులు వీటిని కొనేందుకు ధైర్యం చేయలేకపోతున్నారు.

**పూత దశలోనే దెబ్బ**
సాధారణంగా వర్షాకాలంలో కురిసే వర్షాల వల్ల భూమిలో తేమ పెరిగి, శీతాకాలం నాటి పరిస్థితులకు అనుగుణంగా సీతాఫలాల దిగుబడి ఉంటుంది. ఇవి ఎక్కువగా కాయాలంటే వర్షంతో పాటు నేలలో తేమ కూడా చాలా అవసరం. కానీ గడిచిన వర్షాకాల సీజన్‌లో వర్షాలు లేకపోవడంతో పాటు ఉష్ణోగ్రతలు కూడా భారీగా పెరగడంతో చెట్టుకు పూసిన పూత పిందె దశకు చేరకుండానే నేలరాలిపోతోంది. కొన్ని చెట్లు ఈ దశను దాటి కాయ వరకు వచ్చినా, ఆ తర్వాత ఎండిపోయి రాలిపోతున్నాయి. దీనివల్ల సాధారణంగా చెట్టుకు 50–60 వరకు కనిపించాల్సిన కాయలు ఇప్పుడు పూర్తిగా తగ్గిపోయాయి.

**ఇది కూడా ప్రధాన కారణం..**
సీతాఫలాల లభ్యత తగ్గడానికి కేవలం వాతావరణ పరిస్థితులు మాత్రమే కారణం కాదు. సీతాఫలం చెట్లు ఎక్కువగా పెరిగే ప్రాంతాలను అభివృద్ధి పేరుతో చదును చేసి వెంచర్లు వేయడం, కళాశాలలు, భవనాలు నిర్మించడం కూడా వాటి ఉత్పత్తికి ఆటంకంగా మారింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో సీతాఫలాల లభ్యత మరింత తగ్గిపోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# విద్యుత్ డిమాండ్‌పై ప్రత్యేక దృష్టి

-మొదటిపేజీ తరువాయి
ప్రభావం కనిపిస్తున్న వేళ నీరు, విద్యుత్ వంటి కీలక వనరు లను బాధ్యతాయుతంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎఫ్‌డీసీ) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో నిర్వహించిన 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్' అవార్డుల ప్రదానోత్సవానికి భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరయ్యా రు. ఈ సందర్భంగా యువ కళాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రజల్లో సామాజిక బాధ్యతను పెంపొందించే అంశాలపై లఘుచిత్రాలు, పాటలు, ఇతర సృజనాత్మక కార్యక్ర మాల ద్వారా చైతన్యం తీసుకురావాలని కోరారు. ఎల్‌నినో పరిస్థితుల ప్రభావంతో అక్టోబర్ నెలలోనే విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరిగిందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సాధా రణంగా వాతావరణ పరిస్థితులను బట్టి విద్యుత్ వినియో గంలో మార్పులు చోటుచేసుకుంటాయని, అవసరాలకు అనుగుణంగా విద్యుత్‌ను వినియోగించుకోవడం తోపాటు అనవసర వాడకాన్ని తగ్గించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. ఇంటి నుంచి కార్యాలయం వరకు విద్యుత్ వృథాను అరికట్టేలా ప్రజలు అలవాట్లు మార్చుకోవాలని పిలుపునిచ్చారు. అవసరం లేని సమయంలో లైట్లు, ఫ్యాన్లు, ఇతర విద్యుత్ పరికరాలను ఆఫ్ చేయడం, విద్యుత్ ఆదా చేసే పరికరాలను వినియోగించడం వంటి చిన్నచిన్న చర్యలు కూడా సమిష్టిగా పెద్ద ప్రయోజనాన్ని అందిస్తాయని వివరించారు. నీటి విషయంలోనూ వృథాను అరికట్టి, అందుబాటులో ఉన్న వనరులను భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని వినియోగించుకోవాలని సూచించారు.

**ప్రజల్లోకి బలమైన సందేశం తీసుకెళ్లాలి**
సినిమాలు, లఘుచిత్రాలు, పాటలు ప్రజలపై ప్రభావం చూపే శక్తివంతమైన మాధ్యమాలని ఉపముఖ్యమంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా యువత రూపొందించే సృజనాత్మక కంటెంట్ ద్వారా సామాజిక అంశాలను సులభంగా ప్రజల్లోకి తీసుకెళ్లవ చ్చన్నారు. నీటి సంరక్షణ, విద్యుత్ పొదుపు, పర్యావరణ పరి రక్షణ వంటి అంశాలను కథాంశాలుగా తీసుకుని ప్రజలకు అర్థమయ్యే రీతిలో రూపొందించాలని యువ ఫిల్మ్ మేకర్స్‌కు సూచించారు. తెలుగు సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు, యువ కథానాయకులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు ఈ కార్యక్రమంలో భాగస్వాములై ప్రజలకు ఆదర్శంగా నిలవాలని కోరారు. ప్రముఖులు ఇచ్చే సందేశాలకు విస్తృత ప్రచారం ల భించే అవకాశం ఉన్నందున, ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై వారు తమ వంతు కృషి చేయాలని పేర్కొన్నారు.

**ప్రతిభావంతులకు ప్రోత్సాహం**
ఎఫ్‌డీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్' పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఔత్సాహిక దర్శకులు, కళాకారులను ఈ సందర్భంగా సత్కరించారు. లఘుచిత్రాలతోపాటు ప్రభుత్వ పథకాలపై రూపొందించిన పాటల విభాగాల్లో ఉత్తమ ప్రతిభ ప్రదర్శించిన విజేతలకు నగదు ప్రోత్సాహకాలు, జ్ఞాపికలను అందజేశారు. యువతలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి, వారికి తగిన గుర్తింపు కల్పించడమే ఇటువంటి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన యువ దర్శకులను కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు అభినందించారు. కొత్త ఆలోచనలతో ముందుకు వస్తున్న యువతకు సరైన వేదికలు లభిస్తే వారు మరింత ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. సామాజిక అంశాలను వినూత్నంగా తెరకెక్కించడం ద్వారా సమాజంలో సానుకూల మార్పులకు దోహదపడవచ్చని పేర్కొన్నారు.

**యువతకు అండగా నిలుస్తాం: దిల్ రాజు**
ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు మాట్లాడుతూ.. ప్రతిభ ఉన్న యువతను ఎవరూ ఆపలేరని అన్నారు. తమ ఆలోచనలను సృజనాత్మకంగా ఆవిష్కరించేందుకు యువ కళాకారులు నిరంతరం ప్రయత్నించాలని సూచించారు. కొత్తవారికి అవకాశాలు కల్పించడం, వారి ప్రతిభను గుర్తించడం సినీ రంగ అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఇటువంటి పోటీలు యువ దర్శకుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతోపాటు, భవిష్యత్తులో మరిన్ని మంచి చిత్రాలు రూపొందించేందుకు ప్రేరణనిస్తాయని అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి పిలుపు మేరకు స్పందించిన యువ కథానాయకుడు విజయ్ దేవరకొండను భట్టి విక్రమార్క ఈ సందర్భంగా అభినందించారు. సామాజిక బాధ్యతతో కూడిన కార్యక్రమాల్లో సినీ ప్రముఖులు భాగస్వాములు కావడం అభినందనీయమని పేర్కొన్నారు.

**సందడిగా అవార్డుల వేడుక**
శిల్పకళా వేదికలో జరిగిన ఈ కార్యక్రమం కళాకారులు, సినీ ప్రముఖుల సమక్షంలో ఉత్సాహంగా సాగింది. 'క్రేజీ కల్యాణం' చిత్ర బృందం హాజరై వేడుకలో సందడి చేసింది. యువ ఫిల్మ్ మేకర్స్ తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఈ కార్యక్రమం ఒక మంచి వేదికగా నిలిచింది. నీరు, విద్యుత్ పొదుపు వంటి ప్రజా ప్రయోజన అంశాలను కళారూపాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్న సందేశంతో కార్యక్రమం ముగిసింది. యువ కళాకారులు తమ సృజనాత్మకతను కేవలం వినోదానికే పరిమితం చేయకుండా, సమాజానికి ఉపయోగపడే సందేశాలను అందించేందుకు కూడా వినియోగించాలని ఈ సందర్భంగా వక్తలు పిలుపునిచ్చారు.

## బ్యారేజీల మరమ్మతుపై తర్జనభర్జన!

-మొదటిపేజీ తరువాయి
ఆలోచిస్తోంది. నిర్మాణం చేసిన సంస్థలకే ఇవ్వడం వల్ల అన్నింటిపై అవగాహన ఉంటుందనే అభిప్రాయాన్ని కొందరు ఇంజినీర్లు వ్యక్తం చేస్తున్నారు.

**మరమ్మతుల ఖర్చులన్నీ భరించేది ఎవరు?**
మేడిగడ్డ బ్యారేజీ ఏడో బ్లాక్ కుంగిన ఘటనపై విచారణ జరిపిన విజిలెన్స్ అండ్‌ఎన్‌ఫోర్స్‌మెంట్, నిర్మాణ సంస్థ ఎల్‌అండ్‌టీపై క్రిమినల్ చర్యకు సిఫార్సు చేయడంతోపాటు పునరుద్ధరణకు అయ్యే ఖర్చును కూడా సంస్థే భరించాలని నివేదికలో పేర్కొంది. బ్యారేజీ మరమ్మతు ఖర్చుని నిర్మాణ సంస్థే భరించాలని, లేదంటే ప్రభుత్వం వ్యయం చేసి నిర్మాణ సంస్థ నుంచి వసూలు చేయాలని జస్టిస్? పీసీ ఘోష్? కమిషన్? కూడా సిఫార్సు చేసింది. ఈ సంస్థకు పని పూర్తయినట్లు ఇచ్చిన ధ్రువీకరణ పత్రాన్ని ప్రభుత్వం రద్దు చేయడంతోపాటు విచారణకు ఆదేశించింది.ఏడో బ్లాక్? దెబ్బతిన్నప్పుడు పునరుద్ధరణ బాధ్యత తమదే అని పేర్కొన్న ఎల్? అండ్? టీ, తర్వాత నిర్మాణం పూర్తయి వినియోగం కూడా జరిగిందని, ఈ బాధ్యత తమది కాదని పేర్కొంది. పెండింగ్?లో ఉన్న రూ.470 కోట్ల తుది బిల్లును చెల్లించాలని కూడా కోరింది. నిర్వహణ సమయంలోనే ప్రాజెక్టుకు మరమ్మతుల గురించి నోటీసులు ఇచ్చినా పట్టించుకోలేదని, అప్పుడు పట్టించుకొని ఉంటే బ్యారేజీకి ఇంత తీవ్ర నష్టం జరిగేది కాదని ఇంజినీర్లు చెబుతున్నారు. డిఫెక్ట్? లయబిలిటీ పీరియడ్?లోనే ఉన్నందున గత ఒప్పందంలో తెలిపిన పనులకు మరమ్మతుల బాధ్యత ఈ సంస్థదేనని, అదనంగా పనులు చేయాల్సి వస్తే ప్రభుత్వం భరించాల్సి ఉంటుందని ఇంజినీరింగ్ వర్గాలు పేర్కొంటున్నాయి.

**తుది నిర్ణయం మంత్రివర్గంపై ఆధారపడి ఉంది**
అన్నారం బ్యారేజీలో నిర్మాణ సంస్థ అప్కాన్స్‌కు డిఫెక్ట్ లయబిలిటీ పీరియడ్ పూర్తయింది. ఈ సంస్థకు తుది బిల్లు రూ.170 కోట్లు పెండింగ్‌లో ఉంది. ఈ మొత్తం చెల్లించాలంటూ సంస్థ నోటీసు ఇవ్వడమే కాకుండా ప్రభుత్వంపై కోర్టుకు వెళ్లింది. సుందిళ్ల బ్యారేజీలో మాత్రం డిఫెక్ట్? లయబిలిటీ పీరియడ్? ఇంకా ఉన్నట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. దీనివల్ల బ్యారేజీ నిర్మాణం చేసిన నవయుగకే అదనపు పనులు అప్పగించాల్సి ఉంటుందని నీటిపారుదల శాఖ వర్గాలు పేర్కొంటున్నాయి. కానీ తుది నిర్ణయం మంత్రివర్గంపై ఆధారపడి ఉంటుందని, పలు ప్రత్యామ్నాయాలతో ప్రతిపాదనలు తయారు చేస్తున్నామని నీటిపారుదల శాఖకు చెందిన ఓ ఉన్నతాధికారి తెలిపారు.

## హనుమకొండలో ఐటీ టవర్స్



-మొదటిపేజీ తరువాయి
ఓరుగల్లు ప్రజలకు శుభవార్త తెలిపారు. త్వరలో హనుమకొండలో ఐటి టవర్స్ నిర్మిస్తామని ప్రకటించారు. హనుమకొండ హాఫ్ మారథాన్ రన్‌తో సందడిగా మారింది. హయగ్రీవచారి మైదానం నుండి 5 కి,మీ, 10 కి.మీ, 21 కి.మీ మారథాన్ రన్ నిర్వహించారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తన తనయుడు విశాల్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన నాయిని విశాల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మారథాన్ లో వేలాదిమంది యువత, విద్యావంతులు, ఉద్యోగులు, వైద్యులు, క్రీడాకారులు, వికలాంగులు కూడా పాల్గొన్నారు. హయగ్రీవచారి మైదానం లో మారథాన్ రన్ ను మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా యువతకు చక్కటి సందేశం ఇచ్చిన మంత్రి.. ఓరుగల్లు ప్రజలకు తీపి కబురు చెప్పారు. త్వరలో హనుమకొండలో ఐటి టవర్స్ నిర్మిస్తామని ప్రకటించారు
అనంతరం హనుమకొండలో ఆసక్తికర దృశ్యం చోటుచేసుకుంది. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు స్థానిక టీ దుకాణం వద్ద ఆగి టీ తాగుతూ సందడి చేశారు. నిత్యం ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలతో బిజీగా ఉండే ప్రజాప్రతినిధులు ఇలా రోడ్డుపక్కన సాధారణ టీ స్టాల్ వద్ద కనిపించడంతో ఆ దృశ్యం ఆసక్తిని రేకెత్తించింది. హాఫ్ మారథాన్ ఉత్సాహం మధ్య టీ కప్పుతో కాసేపు సరదాగా గడిపిన నేతల దృశ్యం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది

## భవన నిర్మాణ పనులకు తాగునీరు వాడొద్దు

## మున్సిపల్ కమిషనర్ల కీలక నిర్ణయం



హైదరాబాద్ నగరంలో తాగునీటి కొరతను నివారించడానికి మూడు మున్సిపల్ కార్పొరేషన్లు ముందస్తు చర్యలు చేపట్టాయి. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిని పర్యవేక్షిస్తున్న కమిషనర్ జి. సృజన, కఠినమైన నిబంధనలను అమలు చేయడానికి శుక్రవారం కీలక ఆదేశాలు జారీ చేశారు. నీటి పొదుపు చర్యలను తప్పనిసరిగా పాటించాలని నిర్మాణ సంస్థలకు నోటీసులు జారీ చేయాలని, అలాగే ప్రైవేట్ మురుగునీటి శుద్ధి కర్మాగారాల (ఎస్‌టీపీల) కార్యాచరణ సామర్థ్యాన్ని అంచనా వేయడానికి తనిఖీలు నిర్వహించాలని ఆమె పట్టణ ప్రణాళిక విభాగాన్ని ఆదేశించారు. అదేవిధంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) కమిషనర్ ఆర్.వి. కర్ణన్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి కూడా నీటి సంరక్షణ చర్యలను ప్రారంభించారు. గేటెడ్ కమ్యూనిటీలలో 339 మురుగునీటి శుద్ధి కర్మాగారాలను గుర్తించాం. పట్టణ ప్రణాళిక అధికారులు వాటన్నింటినీ తనిఖీ చేసి, వాటి కార్యాచరణ స్థితిని అంచనా వేస్తారు. అవి పనిచేయకపోతే జరిమానాలు విధిస్తాం. ఈ గేటెడ్ కమ్యూనిటీలలోని పార్కులు, పచ్చదనం నిర్వహణకు ఏ నీటిని ఉపయోగిస్తున్నారనే వివారాలు నమోదు చేస్తాం

**మున్సిపల్ కార్పొరేషన్ల నిర్ణయాలు ఇవే**
తాగునీటిని వాహనాలు కడగడానికి, ఇంటి ఆవరణ శుభ్రం చేయడానికి లేదా రోడ్లపై నీళ్లు చల్లడానికి ఉపయోగించే వారిపై జరిమానాలు విధించాలని నిర్ణయించారు. బహుళ అంతస్తుల నిర్మాణ ప్రాజెక్టులు, ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి మున్సిపల్ నీరు లేదా బోరు నీళ్ల వినియోగాన్ని నిలిపివేయాలి. పార్కులు, రోడ్డు మధ్య భాగాలు ఫుట్‌పాత్‌ల వెంబడి ఉన్న చెట్లకు పునర్వినియోగించిన నీటిని మాత్రమే ఉపయోగించేలా చూడాలని కమిషనర్లు పార్కుల విభాగాన్ని ఆదేశించారు. బిల్డర్లు, కాంట్రాక్టర్లు, గేటెడ్ కమ్యూనిటీలు తమ నిర్మాణ పనులకు, పచ్చదనం నిర్వహణకు మురుగునీటి శుద్ధి కర్మాగారాల(ఎస్టీపీపీ)ల నీటిని తీసుకోవలసి ఉంటుంది. ఈ నిబంధన మున్సిపల్ కార్పొరేషన్లు ఆధ్వర్యంలోని అన్ని సంస్థలకు కూడా వర్తిస్తుంది. వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లో దశలవారీగా ఇంకుడు గుంతలు తవ్వాలి.

# సంపాదకీయం

## మోదీ ట్రాప్‌లో కాంగ్రెస్ !

యుద్ధరంగానికి వెళ్లేటప్పుడు శత్రువు ఎవరో, అతడి వ్యూహం ఏంటో తెలియనంత వరకు ఏ సైన్యమూ విజయ తీరాలకు చేరలేదు."ఇది రాజకీయాలకూ వంద శాతం వర్తిస్తుంది. భారత రాజకీయ చరిత్రలో శతాబ్దానికి పైగా మూలాలున్న గ్రాండ్ ఓల్డ్ పార్టీ కాంగ్రెస్, ప్రస్తుతం తన రాజకీయ దిశనూ, దశనూ పూర్తిగా కోల్పోయిన పరిస్థితి కనిపిస్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలు పన్నుతున్న రాజకీయ వ్యూహాలను అర్థం చేసుకోవడంలో కాంగ్రెస్ నాయకత్వం దారుణంగా విఫలమవుతోంది. ఒక్క మాటలో చెప్పాలంటే, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నరేంద్ర మోదీ నిర్దేశించిన రాజకీయ బాటలోనే నడుస్తూ, ఆయన చేతిలో ఓ పకడ్బందీ కీలుబొమ్మలా మారిపోయింది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ, ఈవీఎంల పనితీరుపై రచ్చ చేస్తూ, భారత ఎన్నికల సంఘంపై , సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై బహిరంగ సమరం ప్రకటించింది. ఎన్నికల సంఘాన్ని కేవలం బిజెపి మరొక అనుబంధ విభాగంగా ముద్రవేస్తూ ప్రజల్లోకి వెళ్లేందుకు తాపత్రయపడుతోంది. ఇక్కడే కాంగ్రెస్ తన ప్రాథమిక లాజిక్‌ను మిస్సయ్యింది. ప్రజాస్వామ్యంలో రాజకీయంగా ఢీకొట్టాల్సింది బిజెపి అనే ప్రత్యర్థి పార్టీని మాత్రమే. కానీ ప్రజాస్వామ్య మూలస్తంభమైన ఎన్నికల సంఘాన్ని బిజెపి రూపంగా చిత్రీకరిస్తూ పోరాడటం ఎంతవరకు సమంజసం?. భారతీయ ఎన్నికల వ్యవస్థ అంత సులువుగా ఫలితాలను మార్చేసే లేదా ప్రభావితం చేసే బలహీనమైన వ్యవస్థ కాదనే సత్యం సగటు పౌరుడికి తెలుసు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది పోలింగ్ సిబ్బంది, బూత్ లెవెల్ ఆఫీసర్లు , వివిధ పార్టీల ఏజెంట్లు కలసి క్షేత్రస్థాయిలో ప్రక్రియను నిర్వహిస్తారు. లక్షల సంఖ్యలో ఉండే క్షేత్రస్థాయి సిబ్బంది ఏదో ఒక రాజకీయ పార్టీకి కొమ్ముకాస్తూ, ఓట్లు తీసేయడమో లేదా వేయడమో ఓ ఆదేశంతో చేయడం అసాధ్యం. అంత పెద్ద ఎత్తున అక్రమాలు చేయడం క్షేత్రస్థాయిలో సాధ్యం కాదన్న క్లారిటీ సామాన్య పౌరులకు ఉంది. కానీ, ఈ చిన్న విషయాన్ని పక్కనబెట్టి, ఎన్నికల సంఘాన్ని బూచిగా చూపిస్తూ రాజకీయం చేయడమే బిజెపి పరిచిన అసలైన ట్రాప్ . ఈ ట్రాప్‌లో పడిన కాంగ్రెస్, ప్రజా సమస్యలను వదిలేసి, ఈసీ రాజీనామాల చుట్టూ తిరుగుతూ రోజురోజుకు ప్రజలకు మరింత దూరమవుతోంది.ఈ గాఎఖీ ప్రక్రియ , ఈసీ వ్యతిరేక ఉద్యమాల వల్ల సామాన్య ప్రజల జీవనంలో ఎలాంటి అలజడీ లేదు. విపక్షాలు చెప్తున్న ఆరోపణలతో సగటు పౌరులు ఏమాత్రం ప్రభావితం కాలేదు. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో కాంగ్రెస్ చేపడుతున్న ఈ ఉద్యమాలకు ఎలాంటి ప్రజాదరణ లభించడం లేదు. స్థానిక నేతలు, యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు ఢిల్లీ వీధుల్లోకి వచ్చి లేదా రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తున్నా, ప్రజలు వాటిని పట్టించుకోవడం లేదు. ఇక్కడొక చేదు రాజకీయ సంకేతాన్ని కాంగ్రెస్ గమనించాల్సి ఉంది. చాలా వరకు ఉత్తరాది రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి అట్టడుగు స్థాయిలో ఉనికే కరువైంది. కాంగ్రెస్ పార్టీకి కొంతమేర బలం ఉన్న దక్షిణాది రాష్ట్రాల్లో, వారు చేస్తున్న ఈ ఉద్యమానికి ఉనికి లేకుండా పోయింది. పార్టీ ఉనికి ఉన్న చోట ఉద్యమానికి స్పందన లేకపోవడం, ఉద్యమం నడిపించాలని చూస్తున్న చోట పార్టీకే పునాదులు లేకపోవడం దేనికి సంకేతం? కాంగ్రెస్ పూర్తిగా ప్రజా పునాదిని కోల్పోయిందనడానికి ఇది ప్రత్యక్ష నిదర్శనం కాదా? బిజెపి విసురుతున్న తీవ్ర హిందూత్వ భావజాలాన్ని తట్టుకోవడానికి, దానికి కౌంటర్ ఇవ్వడానికి కాంగ్రెస్ పార్టీ సాఫ్ట్ హిందూత్వ మార్గాన్ని ఎంచుకుంది. అగ్రనేతలు రాముడు, శివుడు అంటూ కొత్త రాజకీయం ప్రారంభించారు. శివుడు మా దేవుడు అంటూ ప్రకటనలు చేస్తున్నారు. గుళ్ల చుట్టూ తిరగడం, కొత్త దీర్ఘాలు తీయడం ప్రారంభించారు. బిజెపి నిర్మించిన అదే పిచ్‌పై బ్యాటింగ్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ వ్యూహం వల్ల కాంగ్రెస్‌కు ఒరిగింది ఏమీ లేదు సరే కదా, ఉన్నది ఊడింది. సాంప్రదాయ ముస్లిం ఓటర్లలో అసంతృప్తికి ఇది కూడా ఓ కారణం. కాంగ్రెస్ అవకాశవాద హిందూత్వ ధోరణిని చూసి ముస్లింలు ఆ పార్టీకి దూరమై, సొంత ప్రాంతీయ శక్తులను ఆశ్రయిస్తున్నారు. సాఫ్ట్ హిందూత్వ నాటకాలను అసలైన హిందూ ఓటర్లు ఎంతమాత్రం నమ్మడం లేదు.ఒరిజినల్ హిందూత్వ బ్రాండ్ అందుబాటులో ఉన్నప్పుడు, నకిలీ సాఫ్ట్ వెర్షన్‌ను వారెందుకు ఆదరిస్తారు?. ఫలితంగా, బిజెపి పరిచిన మార్గంలోనే పయనిస్తూ కాంగ్రెస్ పార్టీ తన పరిధిని నిరంతరం కుంచించుకుపోయేలా చేసుకుంటోంది.కాంగ్రెస్ పార్టీ పెద్దలు గుండెల మీద చేయి వేసుకుని, తమ సామాజిక ఓటు బ్యాంక్ పునాదులు ఎలా కదిలిపోయాయో ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఏ సామాజిక వర్గం ఈ రోజు కాంగ్రెస్‌తో ఉంది?. ఓసీలు ఎప్పుడో కాంగ్రెస్ కు దూరమయ్యారు. బిజెపి లేదా స్థానిక ప్రాంతీయ పార్టీల వైపు మొగ్గు చూపుతున్నారు. కాంగ్రెస్‌ను పూర్తిగా పక్కనబెట్టారు. బిజెపి సాధించిన అతిపెద్ద రాజకీయ విజయం ఓబీసీలను తమ వైపు తిప్పుకోవడం. మిగిలిన ఓబీసీ ఓటు బ్యాంక్ ప్రాంతీయ పార్టీల చేతుల్లో ఉంది. ప్రాంతీయ పార్టీలు, కొత్తగా ఆవిర్భవించిన సొంత వర్గ నేతల ముస్లింలు వైపు వెళ్తున్నారు. దళిత, క్రైస్తవ వర్గాల్లోని ఒక భాగం మాత్రమే ప్రస్తుతం కాంగ్రెస్‌కు మిగిలి ఉన్న బలహీనమైన ఆసరా. అంతేకాదు, కులమతాలకు అతీతంగా ఉండే సమాజంలోని మధ్యతరగతి పౌరులు, విద్యార్థులు, ఉద్యోగులు బిజెపి విధానాలను తీవ్రంగా వ్యతిరేకించే వారైనా సరే? కాంగ్రెస్‌కు ఓటేయడానికి వెనుకంజ వేస్తున్నారు. బిజెపిని వ్యతిరేకించడం సరే, కానీ ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్‌కు ఓటేసి మళ్లీ మనల్ని మనం ద్వితీయ శ్రేణి పౌరులుగా మార్చుకోవాలా? బలహీనమైన, దిశాలేని నాయకత్వానికి రాజ్యాధికారం ఇవ్వాలా? అని సగటు మధ్యతరగతి పౌరుడు ఆలోచిస్తున్నాడు. ఈ భయాన్ని, అనుమానాన్ని పోగొట్టడంలో కాంగ్రెస్ ఘోరంగా విఫలమైంది.కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా ఢిల్లీలోని ఏసీ గదులు, జంతర్ మంతర్ ధర్నాలు, లాజిక్ లేని ఈసీ వ్యతిరేక పోరాటాల నుంచి బయటకు రావలసి ఉంది. శత్రువు విసిరిన ఎరను మింగి, మోదీ పన్నిన వ్యూహాల్లోనే తిరుగుతూ మా ఓట్లు పోయాయి, వ్యవస్థలు పోయాయి అని రోదించడం వల్ల ఏ రాజకీయ పార్టీకి భవిష్యత్తు ఉండదు.ప్రజాస్వామ్యంలో ప్రజల నిజమైన సమస్యలు ధరల పెరుగుదల, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, గ్రామీణ ప్రాంతాల సంక్షోభం వంటి అంశాలపై నిర్మాణాత్మకంగా పోరాడకుండా, కేవలం వ్యవస్థల వైఫల్యాన్ని వేలెత్తి చూపిస్తూ కాలక్షేపం చేస్తే కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా కూడా దక్కని రోజులు ముందే ఉన్నాయి. యూపీఏ ప్రభుత్వం రెండో సారి ప్రభుత్వంలో అంత వ్యతిరేకత ఎలా పెరిగిందో.. దాన్ని బీజేపీ ఎలా క్యాష్ చేసుకుందో ఒక్క సారి స్టడీ చేస్తే కాంగ్రెస్ పార్టీకి తాము చేస్తున్న తప్పులేమిటో.. నడవాల్సిన బాట ఏమిటో అర్థమవుతుంది. కానీ కాంగ్రెస్‌కు అలాంటి ఆలోచనలు లేవు.పాత పునాదులు కదిలిపోయాయి.. ఉన్న ఓటు బ్యాంకులు కరిగిపోయాయి.. ప్రత్యామ్నాయ ఓటర్లు ముఖం చాటేస్తున్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకత్వం కళ్లు తెరచి, తమ వ్యూహాత్మక అంధత్వాన్ని వీడి, ప్రజాక్షేత్రంలో అసలైన రాజకీయం చేయకపోతే? సుదీర్ఘ చరిత్ర ఉన్న ఈ మహావృక్షం, మోదీ వేసిన రాజకీయంలో శాశ్వతంగా ఓటమి పాలైన ఓ సాధారణ ఆటగాడిగానే మిగిలిపోవడం ఖాయం!

# నిరంతర విద్యుత్తు ఏమైపాయె?



రాష్ట్రంలో విద్యుత్తు కోతలు రైతులను కంటతడి పెట్టిస్తున్నాయి. వ్యవసాయానికి సరిపడా కరెంటు అందడం లేదు. రైతులు సబ్‌స్టేషన్ల వద్ద ఆందోళనలు చేస్తున్నారు.వర్షాభావ పరిస్థితులతో ఇప్పటికే ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు విద్యుత్తు అంతరాయాలు అదనపు భారంగా మారుతున్నాయి. సెప్టెంబర్, అక్టోబర్‌లో పలు ప్రాంతాల్లో రైతులు నిరసనలకు దిగారు. ఈ పరిస్థితుల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన 24 గంటల ఉచిత విద్యుత్తు సరఫరా ఇప్పుడు ఏమైపోయిందన్న ప్రశ్న సహజంగానే తలెత్తుతున్నది. ప్రభుత్వం చెప్తున్న విద్యుత్తు సరఫరా లెక్కలకు, రైతులు అనుభవిస్తున్న వాస్తవ పరిస్థితులకు మధ్య తేడా ఎందుకు కనిపిస్తున్నది? ఈ ప్రశ్నలకు ప్రభుత్వ పెద్దలు రాజకీయ ఆరోపణలతో ఎదురుదాడికి పాల్పడకుండా వాస్తవాలతో సమాధానం చెప్పాల్సిన అవసరం ఉన్నది. రైతుల పొలాలకు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయి. ఇప్పటికే వర్షాలు సరిగా కురవకపోవడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. సరిపడా ఎరువులు దొరకక ఆందోళనలో చిక్కుకున్నారు. ఇటువంటి సమస్యలతో సతమతమవుతున్న నేపథ్యంలో విద్యుత్తు కోతలు మరో సంక్షోభాన్ని సృష్టించాయి. ఆ సంక్షోభంలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియక అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. రాత్రివేళల్లో పొలాలకు వెళ్లాల్సి రావడం, మోటార్ల వద్ద వేచి ఉండటం, తక్కువ వోల్టేజీతో పంపుసెట్లు దెబ్బతినడం వంటి సమస్యలతో రైతులు నష్టపోతున్నారు. విద్యుత్తు అంతరాయాలతో పంటకు సరైన సమయంలో నీరు అందకపోతే దిగుబడి తగ్గుతుంది. పంట నష్టపోతే దాని ప్రభావం తర్వాతి సాగు పెట్టుబడులపైనా పడుతుంది. విద్యుత్తు కోతల సమస్య సాగుతోనే ఆగిపోదు. చిన్న పరిశ్రమలు, వర్క్‌షాపులు, దుకాణాలు, సేవారంగ సంస్థల పని కూడా విద్యుత్తుపై ఆధారపడుతుంది. కోతల వల్ల ఉత్పత్తి నిలిచిపోతుంది. పనివేళల నష్టం, జనరేటర్ల ఏర్పాటుతో ఖర్చులు పెరుగుతాయి. గృహ వినియోగదారులపై కూడా తీవ్రమైన ప్రభావం పడుతుంది. ప్రజలకు అవసరమైన మేరకు విద్యుత్తును అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చూడాలి. లోటు ఏర్పడితే ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోళ్లు చేయాలి. ఇందుకోసం ప్రణాళికతో పని చేయాలి. బొగ్గు సరఫరా నిరంతరంగా ఉండేలా చూడాలి. ఉత్పత్తి కేంద్రాలను సమర్థంగా నిర్వహించాలి. ప్రసార, పంపిణీ వ్యవస్థలను పటిష్టం చేయడం కూడా అంతే ముఖ్యం. విద్యుత్తు డిమాండ్ పెరుగుతున్న కొద్దీ ముందస్తు ప్రణాళిక అవసరం పెరుగుతుంది. రాష్ట్రంలో 202425 ఆర్థిక సంవత్సరంలో నమోదైన విద్యుత్తు గరిష్ఠ డిమాండ్ 17,162 మెగావాట్లు కాగా, 202526లో అది 18,548 మెగావాట్లకు చేరింది. అంటే పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తి, కొనుగోళ్లు, సరఫరా వ్యవస్థలను నిరంతరం బలోపేతం చేయాల్సిన అవసరం ఉన్నది. ఏ ప్రాంతంలో ఎంత విద్యుత్తు సరఫరా చేస్తున్నారు? ఎంతసేపు అంతరాయాలు ఏర్పడుతున్నాయి? అందుకు కారణం ఏంటో చెప్పాలి. ఉత్పత్తి తగ్గిందా? స్థానిక లైన్లు,ట్రాన్స్‌ఫార్మర్లలో సమస్యలు ఏమైనా ఉన్నాయా? ప్రజలకు వెల్లడించాలి. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల విద్యుత్తును సరఫరా చేసింది. ప్రస్తుత ప్రభుత్వం అదే స్థాయి సేవను కొనసాగించేందుకు ఏం చర్యలు తీసుకుంటున్నది? అంటే సమాధానం లేదు. విద్యుత్తు కొనుగోళ్లకు సంబంధించిన ఒప్పందాలు, ఉత్పత్తి కేంద్రాల పనితీరు, బొగ్గు నిల్వలు, సరఫరా వ్యవస్థలోని బలహీనతలపై శ్వేతపత్రం విడుదల చేయాలి. గత ప్రభుత్వంపై అక్కసుతో అనసవర నిందలు వేయడం సమస్యకు పరిష్కారం కాదు. ఈ విషయం కాంగ్రెస్ పాలకులు గుర్తుంచుకోవాలి. విద్యుత్తు సమస్యను అధిగమించడానికి ప్రభుత్వం తక్షణ, దీర్ఘకాలిక చర్యలను సమాంతరంగా చేపట్టాలి. ముందుగా వ్యవసాయానికి నాణ్యమైన త్రీఫేజ్ విద్యుత్తు సరఫరా షెడ్యూల్‌ను గ్రామాల వారీగా ప్రకటించాలి. అనివార్యమైన అంతరాయాలు ఏర్పడితే రైతులకు ముందుగానే సమాచారం అందించాలి. సబ్ స్టేషన్లలో సరఫరా సమయాలను నమోదు చేసి, వాటిని ప్రజలకు అందుబాటులో పెట్టాలి. ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలి. తక్కువ వోల్టేజీ సమస్యలను పరిష్కరించేందుకు ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని పరిశీలించాలి. ఓవర్‌లోడింగ్ ఉన్న ప్రాంతాల్లో అవసరమైన సాంకేతిక మార్పులు చేపట్టాలి. మరమ్మతులు, నిర్వహణను ముందస్తు స్పష్టమైన ప్రణాళిక అమలు చేయాలి. విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాల సామర్థ్యం, బొగ్గు సరఫరా, విద్యుత్తు కొనుగోళ్లను సమీక్షిస్తూ నెల ముందుగానే అంచనా వేయాలి. సౌర విద్యుత్తు ఉత్పత్తిని పెంచడంతోపాటు, అవసరమైన చోట నిల్వ సాంకేతికతను అభివృద్ధి చేయడం కూడా దీర్ఘకాలిక పరిష్కారంలో భాగం కావాలి. విద్యుత్తు సంస్థల ఆర్థిక పరిస్థితిని నిర్లక్ష్యం చేయకూడదు. సరఫరా వ్యయం, ఒప్పందాలు, బకాయిలు, రాయితీల చెల్లింపులపై పారదర్శకత అవసరం. విద్యుత్తు నాణ్యత, సరఫరా తగ్గకూడదు. ఉచిత విద్యుత్తు పథకాలు కొనసాగించాలి. అవసరమైన నిధులు, విద్యుత్తు లభ్యతపై ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలి. అనుభవ రాహిత్యంతో వ్యవహరిస్తున్న సీఎం భేషజాలకు పోకుండా ప్రజల ఇబ్బందులను పరిష్కరించేలా కృషి చేయాలి. విద్యుత్తు సరఫరాలో అంతరాయాలు లేవని ప్రభుత్వం బుకాయిస్తున్నది. మరి సబ్‌స్టేషన్ల వద్ద రైతులు ఎందుకు నిరసనలు తెలుపుతున్నారో మంత్రులు వివరించాలి. సమస్యలను ఎప్పటిలోగా పరిష్కరిస్తారో చెప్పాలి. ఎక్కడైనా సరఫరా లోపం ఉంటే బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకోవాలి. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ సాధించిన అభివృద్ధిలో వ్యవసాయం, సాగునీరు, విద్యుత్తు కీలక పాత్ర పోషించాయి. ఆ ప్రగతి కొనసాగాలంటే విద్యుత్తు సరఫరాలో స్థిరత్వం ఉండాలి. ప్రభుత్వం ముందున్న పని ఒక్కటే. విద్యుత్తు సరఫరాపై ప్రకటనలు ఎన్ని చేశారనేది కాదు, ప్రజలకు నాణ్యమైన కరెంటును ఎంత నిరంతరంగా అందించారనేది ముఖ్యం. మాటల కు, చేతలకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గిస్తేనే విద్యుత్తు కోతల సమస్యకు పరిష్కారం లభిస్తుంది. విద్యుత్తు సరఫరాలో అంతరాయాలు లేవని ప్రభుత్వం బుకాయిస్తున్నది. మరి సబ్‌స్టేషన్ల వద్ద రైతులు ఎందుకు నిరసనలు తెలుపుతున్నారో మంత్రులు వివరించాలి. సమస్యలను ఎప్పటిలోగా పరిష్కరిస్తారో చెప్పాలి. ఎక్కడైనా సరఫరా లోపం ఉంటే బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకోవాలి. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయడం ప్రభుత్వ బాధ్యత. తెలంగాణ సాధించిన అభివృద్ధిలో వ్యవసాయం, సాగునీరు, విద్యుత్తు కీలక పాత్ర పోషించాయి.

# యూత్ పెట్టే పరీక్షలో మోదీ పాసవుతారా?

హార్దిక్ పటేల్ ఎవరికైనా గుర్తున్నాడా? ఒక దశాబ్దం క్రితం వార్తా పత్రికల ఫ్రంట్ పేజీలలోను, టెలివిజన్ ప్రైమ్--టైమ్ ప్రసారాలలోనూ అతడికి చాలా ప్రాధాన్యం లభించింది. 2015లో గుజరాత్‌లో పాటీదార్ సామాజికుల ఆందోళనకు పటేల్ నాయకత్వం వహించినప్పుడు అతడి వయసు 22 సంవత్సరాలే. హార్దిక్ ర్యాలీలు ఆ రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని కుదిపివేశాయి. దానికి గడ్డు పరిస్థితులను సృష్టించాయి. అవి చివరకు 2016లో ముఖ్యమంత్రి ఆనందిబెన్ పటేల్ నిష్క్రమణకు దారితీశాయి. నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీని సవాల్ చేసిన ఆ యువకుడు ఇప్పుడు మరో బీజేపీ ఎమ్మెల్యే! తిరుగుబాటు నుంచి పాలకపక్షం శ్రేణుల్లోకి హార్దిక్ ప్రస్థానం 'గుజరాత్ మోడల్ ఆఫ్ మేనేజింగ్ డిసెంట్' (భిన్నాభిప్రాయాలు, నిరసనలను అణచివేయడంలో గుజరాత్ విధానం)ను విశదం చేస్తుంది. ఒక ఉద్యమాన్ని రాజ్యాధికారంతో అణచివేసేందుకు మీరు ప్రయత్నించవచ్చు లేదా ఆ ఉద్యమ ప్రధాన నాయకులను అధికార రాజకీయ వ్యవస్థలో భాగస్వాములుగా చేసుకోవచ్చు. నిరసనకారుడు ఒక భాగస్వామిగా మారవచ్చు, ఆందోళనకారుడు అస్మదీయుడు కాగలడు. అయితే ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ ఇప్పుడు ఎదుర్కోవలసిన ప్రశ్న-- బలవంతపెట్టడం లేదా కలుపుకుపోవడం, లేక ఆ రెండు పద్ధతుల కలగలుపుతో గుజరాత్‌ను పాలించిన రీతిలో విశాల భారత్‌ను పరిపాలించడం సాధ్యమేనా? ఢిల్లీలో ఇటీవల కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆందోళనకారులపై దమనకాండ ఆ సవాల్‌కు ఒక దృష్టాంతంగా నిలుస్తుంది. భారత ఎన్నికల సంఘం ప్రధానాధికారి (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా తలపెట్టిన నిరసనలను భగ్నం చేసేందుకు ఢిల్లీ పోలీసులు ముందస్తుగా సీజేపీ నిరసనకారులను నిర్బంధంలోకి తీసుకున్నారు. ప్రజలు నిరసన ప్రదేశానికి చేరకుండా అవరోధాలు కల్పించారు. వందలాది యువజనులను అదుపులోకి తీసుకుని తాత్కాలిక డిటెన్షన్ సెంటర్లకు తరలించారు. ఈ పరిణామాలను కవర్ చేస్తున్న జర్నలిస్టులు కూడా పోలీసు ప్రతాపాలకు గురయ్యారు. సాధారణంగా ద్వైధీభావంతో వ్యవహరించే సుప్రీంకోర్టు సైతం నిరసన తెలిపే స్వేచ్ఛ ఒక ప్రాథమిక హక్కు అని మరోసారి నొక్కి చెప్పిందంటే పోలీసులు వ్యవహరించిన తీరు ఎంత అప్రజాస్వామికంగా ఉన్నదో అర్థమవుతుంది. ప్రతిపక్షాల మరో అరాచక ఆందోళనను తాము ఎదుర్కొంటున్నట్టు మోదీ సర్కార్ విశ్వసించి ఉండవచ్చు. విపక్షాల నిరసనను పోలీసులతో అదుపుచేయవచ్చని, రాజకీయ దురుద్దేశాలతో ఆ నిరసనకు పూనుకున్నారని కొట్టివేయవచ్చని కూడా పాలకులు భావించి ఉండవచ్చు. నిరసనల నిర్వాహకులను అరెస్ట్ చేయడం ద్వారా వాటి ప్రభావాన్ని నివారించవచ్చని వారు అనుకుని ఉండవచ్చు. అయితే ఆ అంచనా పూర్తిగా ప్రమాదకరమైన తప్పుడు ఆలోచనే. ఢిల్లీ పరిణామాలు ఈ విషయాన్నే ధ్రువపరుస్తున్నాయి. ఇది సీఏఏ (పౌరసత్వ చట్ట సవరణ) వ్యతిరేక ఆందోళన కాదు. ఆ సందర్భంలో నిరసనకారులను జాతి వ్యతిరేకులు అని అధికార వర్గాలు నిత్యం నిందించాయి. వారిలో ఒకరైన ఉమర్ ఖలీద్ 2020 నుంచి జైలులో ఉన్నాడు. ఇది మూడు కొత్త వ్యవసాయ చట్టాలపై ప్రజ్వరిల్లిన రైతుల ఉద్యమం కూడా కాదు. ఉద్యమించిన రైతులను ప్రభుత్వం తొలుత ప్రతిఘటించింది. వారిలో కొందరు ఖలిస్థానీలు అని కూడా ఆరోపించింది. అంతిమంగా నవంబర్ 2021లో ఆ మూడు చట్టాలను ఉపసంహరించుకోవడం మోదీ సర్కార్‌కు అనివార్యమయింది. ఈ ఉదంతాలు అన్నీ ప్రజా ఉద్యమాలను ఎదుర్కోవడంలో ప్రభుత్వ సంసిద్ధతను తెలియజేశాయి. ప్రస్తుత ఉద్యమం విసురుతున్న సవాల్ స్వభావాన్ని ప్రభుత్వం అర్థం చేసుకున్నదా లేదా అన్నది ఈ నాటి ఒక ముఖ్యమైన ప్రశ్న. ఎందుకంటే ఇది కాంగ్రెస్, రాహుల్‌గాంధీ లేదా కొన్ని ప్రాంతీయ రాజకీయ పక్షాలతో వ్యవహరించడమంత తేలికైన విషయం కాదు, బీజేపీకి ఒక శక్తిమంతమైన ఎన్నికల యంత్రాంగం ఉన్నది. గత పదేళ్లుగా ఆ పార్టీ జాతీయ, రాష్ట్ర స్థాయి ఎన్నికలలో అప్రతిహతంగా గెలుస్తూ వస్తోంది. ఎన్నికలు వచ్చినప్పుడు సీఈసీగా జ్ఞానేశ్ కుమార్ ఉన్నా, లేకపోయినా తమ ప్రత్యర్థులతో సమర్థంగా పోటీ పడేందుకు అవసరమైన సమస్త వనరులు తమకు ఉన్నాయనే ధీమా బీజేపీ నాయకులకు ఉన్నది. అయితే ప్రస్తుత సవాల్ ఒక సంప్రదాయ రాజకీయ పక్షం నుంచి వచ్చింది కాదు. రాజకీయ నాయకుల తీరుతెన్నుల పట్ల ఏ మాత్రం సహనం లేని యువ భారతీయులు విసిరిన సవాల్ అది. సంప్రదాయ రాజకీయ ప్రత్యామ్నాయాలను కూడా వారు విశ్వసించరు. మరింత ముఖ్యమైన విషయమేమిటంటే పాలకులతో ఘర్షణపడినప్పుడు వారు కోల్పోయేది కూడా ఏమీ లేదు. మరి ఇటువంటి యువ భారతీయుల నుంచి సవాల్ ఎదురయినప్పుడు పాలకులు ఎలా ప్రతిస్పందించాలి? వారి ఆగ్రహం పాలకులకు పూర్తిగా ఒక భిన్నమైన రాజకీయ సవాల్‌ను విసిరింది, సందేహం లేదు. ప్రతిస్పందన కూడా భిన్నమైన రీతిలో ఉండితీరాలి. అయితే తాము ఎదుర్కొంటున్న శక్తిని మోదీ ప్రభుత్వం తక్కువగా అంచనా వేసిందని భావించేందుకు ఆస్కారమున్నది. గత మేలో సీజేపీ తొలుత ప్రజాజీవితంలో ప్రత్యక్షమయినప్పుడు ప్రభుత్వమూ, దాని మద్దతుదారులు దానిని కొట్టివేశారు, తేలికగా తీసుకున్నారు. గౌరవప్రదంగా లేని పేరు, మీమ్స్ ఆధారిత రాజకీయాలు దానిని దూషణ భూషణలకు గురిచేశాయి. సీజేపీతో వచ్చే ముప్పు ఏమీ లేదని భావించినందునే జంతర్ మంతర్ వద్ద నిరసన ప్రదర్శనకు దానిని అనుమతించారు. అయితే నీట్ ప్రశ్నపత్రాల లీక్ విషయంలోను, తమ భవిష్యత్తు విషయంలోనూ యువ భారతీయుల వ్యాకులత, ఆగ్రహావేశాలు అంత తేలిగ్గా సమసిపోయేవి కావు. సీజేపీ ఉద్యమం విద్యార్థులు, యువజనులకే పరిమితం కాకుండా విశాల ప్రజాశ్రేణుల మద్దతును పొందింది. నీట్ ప్రశ్నపత్రాల వివాదంపై ప్రభుత్వ ప్రతిస్పందన రాజకీయ పర్యవసానాలకు దారితీసింది. కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనివార్యమయింది. ప్రస్తుత ఉద్యమం ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా జరుగుతోంది. ప్రతిపక్షాలు ఉద్యమించీ ఉద్యమించీ అలసిపోయి మిన్నకుండి పోతాయని ప్రభుత్వం భావిస్తుందేమో. కానీ నిరసనకారుల పట్ల పోలీసులు వ్యవహరించిన దృశ్యాలు ప్రజల మనః ఫలకాల నుంచి అంత త్వరగా చెరిగిపోతాయా? యువ నిరసనకారులపై హిందూ రక్షాదళ్ అనే హిందుత్వ బృందం దాడుల విషయమేమిటి? అటువంటి సంఘటనలపై విచారణ తప్పనిసరి. వాటికి జవాబుదారీతనం లేకపోతే ఎలా? మౌనం వహించడం సరికాదు. యువజనులపై పోలీసుదాడుల దృశ్యాలు డిజిటల్ విశ్వంలో వెన్వెంటనే వ్యాపించాయి. ప్రభుత్వానికి అనుకూలంగా ఉండే టీవీ చానెళ్లు సైతం ఆ ఉదంతాలకు సంబంధించిన వార్తల ప్రసారాన్ని ఉపేక్షించలేకపోయాయి. ఇక్కడ తరాల అంతరం కూడా స్పష్టంగా కనిపిస్తోంది. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ చేయడం నేర్చుకోవడానికి ప్రయత్నిస్తున్న మంత్రులు, రాజకీయవేత్తలు ఉన్న ప్రపంచం... రాజకీయ సమాచారాన్ని స్వతస్సిద్ధంగా సృష్టించి, పంచుకుంటూ, స్పందిస్తున్న యువజనులు ఉన్న ప్రపంచం ఒకటి కావు. అవి పూర్తిగా భిన్నమైనవి. ఒక మంత్రి పక్కా ప్రణాళికతో అత్యంత జాగ్రత్తగా రూపొందించిన సందేశం ప్రజలలోకి విస్తృతంగా వెళ్లవచ్చు. అయితే వారు దానికి ఎలా స్పందించాలో అది నిర్దేశించలేదు. డిజిటల్ ప్రజారంగం ఒక టెలివిజన్ స్టూడియోకు భిన్నమైనది. టీవీ స్టూడియోలో అయితే ఎవరు, ఎప్పుడు మాట్లాడాలో ప్రభుత్వం నిర్ణయించగలదు. డిజిటల్ విశ్వం విషయంలో అటువంటిది కుదరదు. ఈ కారణంగానే ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవల్సిన అవసరమున్నది. ప్రజాస్వామిక జవాబుదారీతనం అనేది ఉద్యోగాలు, ధరల పెరుగుదల, పరీక్షల నిర్వహణ, తమ భావి అవకాశాలపై వ్యాకులతల నుంచి వేరుగా ఉండే అంశం కాదని యువ భారతీయులు భావిస్తున్నారు. ఈ దృష్ట్యా ప్రస్తుత ఆందోళనల పట్ల మోదీ ప్రభుత్వం భిన్న దృక్పథంతో వ్యవహరించవలసిన అవసరమున్నది. భారత్ అంటే కేవలం గుజరాత్ మాత్రమే కాదు కదా. గుజరాత్ నమూనా పూర్తిగా ఒక అత్యంత కేంద్రీకృత రాజకీయ నాయకత్వం ప్రాతిపదికన రూపొందింది.

# ఐక్యత ఫౌండేషన్ 25వ జాబ్ డ్రైవ్‌లో కల్వకుర్తి కి చెందిన 25 మంది యువత ఎంపిక

**నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం**
**టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)



కల్వకుర్తి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 25వ జాబ్ డ్రైవ్‌లో కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన 25 మంది యువత మొదటి రౌండ్‌లో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో అక్టోబర్ 13న నిర్వహించిన ఈ జాబ్ డ్రైవ్‌లో వివిధ మండలాల నుంచి నిరుద్యోగ యువత హాజరై ఉద్యోగ అవకాశాల కోసం ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. అక్టోబర్ 16న వెల్లడించిన మొదటి రౌండ్ ఎంపిక ఫలితాల్లో మొత్తం 25 మంది అభ్యర్థులు ఎంపికైనట్లు ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.

**ఆరు మండలాల యువతకు ఉద్యోగావకాశాలు**

ఈ జాబ్ డ్రైవ్‌లో కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన అభ్యర్థులు పాల్గొనగా, మండలాల వారీగా ఎంపికైన వారి వివరాలు ఇలా ఉన్నాయి. ఆమనగల్ మండలం: 3 మంది వెల్దండ మండలం: 12 మంది కడ్తాల్ మండలం: 2 మంది తలకొండపల్లి మండలం: 4 మంది కల్వకుర్తి మండలం: 3 మంది మాడ్గుల మండలం: 1 వ్యక్తి మొత్తంగా ఆరు మండలాల నుంచి 25 మంది యువత మొదటి రౌండ్‌లో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఇందులో వెల్దండ మండలం నుంచి అత్యధికంగా 12 మంది ఎంపిక కావడం విశేషం. నిరుద్యోగ యువతకు అండగా ఐక్యత ఫౌండేషన్ గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను చేరువ చేయాలనే ఉద్దేశంతో ఐక్యత ఫౌండేషన్ జాబ్ డ్రైవ్‌లను నిర్వహిస్తోంది. యువతలో ఉన్న నైపుణ్యాలను గుర్తించి, వారికి తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సంస్థ చేస్తున్న ప్రయత్నాలు నిరుద్యోగులకు ఉపయోగపడుతున్నాయి. ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లలేని యువతకు స్థానికంగా ఉద్యోగ అవకాశాల సమాచారం అందించడం, ఇంటర్వ్యూలకు హాజరయ్యేలా ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తోంది. ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో నిర్వహిస్తున్న ఈ జాబ్ డ్రైవ్‌లు యువతలో ఆశలు నింపుతున్నాయి. ఉద్యోగం సాధించడం ద్వారా యువత తమ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవడంతో పాటు స్వయం సమృద్ధి సాధించేందుకు అవకాశం లభిస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఎంపికైన యువతకు అభినందనలు మొదటి రౌండ్‌లో ఉద్యోగాలకు ఎంపికైన 25 మంది యువతకు ఐక్యత ఫౌండేషన్ తరఫున నిర్వాహకులు హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు తమకు లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉద్యోగాల్లో ప్రతిభ కనబరచాలని, ఉన్నత స్థాయికి ఎదిగి పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు. ఉద్యోగాల ద్వారా వారి కుటుంబాల్లో ఆర్థిక భరోసా పెరగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యోగాల కోసం అర్హులైన అభ్యర్థులు సంప్రదించండి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న అర్హత కలిగిన నిరుద్యోగ యువత ఐక్యత ఫౌండేషన్‌ను సంప్రదించాలని నిర్వాహకులు సూచించారు. ఉద్యోగ అవకాశాలకు సంబంధించిన వివరాల కోసం 9848244119 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. యువత ఈ అవకాశాలను వినియోగించుకుని తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని పిలుపునిచ్చారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ చేపడుతున్న ఇటువంటి కార్యక్రమాలు మరింత విస్తరించి, గ్రామీణ ప్రాంతాల యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు అందించాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.

# ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ "స్వచ్ఛ జలధార"

**9వ వార్డు సంజాపూర్‌లో తాగునీటి నిల్వ ట్యాంకుల శుభ్రత**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి ప్రజలకు పరిశుభ్రమైన, నాణ్యమైన తాగునీటిని అందించి ప్రజారోగ్యాన్ని పరిరక్షించడమే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన "స్వచ్ఛ జలధార" కార్యక్రమం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 17న కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు సంజాపూర్‌లో తాగునీటి నిల్వ ట్యాంకుల శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా నీటి ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజలకు మెరుగైన తాగునీటి సరఫరా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. జర్మన్ సాంకేతికతతో ట్యాంకుల శుభ్రత

తాగునీటి నిల్వ ట్యాంకుల్లో కాలక్రమేణా పేరుకుపోయే మురికి, వ్యర్థాలను తొలగించేందుకు జర్మన్ సాంకేతికతతో కూడిన ప్రత్యేక యంత్రాలను వినియోగించారు. ఆధునిక పద్ధతుల ద్వారా ట్యాంకులను పరిశుభ్రపరిచి, తాగునీటి నాణ్యతను మెరుగుపరిచేందుకు నిర్వాహకులు చర్యలు చేపట్టారు. ప్రజలకు సరఫరా చేసే తాగునీటి నిల్వ వ్యవస్థలను




క్రమం తప్పకుండా శుభ్రపరచడం ద్వారా నీటి పరిశుభ్రతను కాపాడుకోవచ్చని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

గ్రామగ్రామాన స్వచ్ఛ జలధార కార్యక్రమం ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన "స్వచ్ఛ జలధార" కార్యక్రమాన్ని కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో దశలవారీగా నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉండేలా నీటి నిల్వ ట్యాంకుల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా చేపడుతున్న ఈ కార్యక్రమం ద్వారా తాగునీటి వ్యవస్థల నిర్వహణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే కాకుండా, పరిశుభ్రత ప్రాముఖ్యతను తెలియజేస్తున్నారు. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో కొనసాగుతున్న ఈ సేవా కార్యక్రమం ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు దోహదపడుతోంది. తాగునీటి ట్యాంకుల శుభ్రతతో పాటు వాటి నిర్వహణపై సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు నిరంతరం దృష్టి సారించాలని పలువురు అభిప్రాయపడ్డారు.

**స్థానిక నాయకులు, ఫౌండేషన్ సభ్యుల భాగస్వామ్యం**

ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ చిత్తరి ఎల్లమ్మ శ్రీనివాసులు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీను నాయక్, నిరంజన్, లక్ష్మయ్య, యువ నాయకుడు గణేష్ యాదవ్, ప్రశాంత్, రామకృష్ణ, నరేష్, శివ, గ్రామ పెద్దలు లక్ష్మయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలి..

**తాగునీటి ఇబ్బందులు కలగకుండా ప్రణాళికలు**
**సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండలం లోని లింగరావుపల్లి రానున్న రోజుల్లో ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని గ్రామంలో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని లింగరావుపల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి సూచించారు. నీటి సంరక్షణ, తాగునీటి సరఫరా, వ్యవసాయ రంగానికి అవసరమైన నీటి వినియోగం, గ్రామీణ ఉపాధి కల్పన వంటి కీలక అంశాలపై శనివారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆయన అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు.

**తాగునీటి కొరత నివారణకు ముందస్తు ప్రణాళికలు..**

గ్రామంలో భవిష్యత్తులో తాగునీటి కొరత తలెత్తకుండా ఇప్పటి నుంచే అవసరమైన ప్రణాళికలు రూపొందించుకోవాలని గ్రామసభలో చర్చించారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం, నీటిని వృథా చేయకుండా పొదుపు చర్యలు పాటించడం, అవసరమైన చోట నీటి సంరక్షణ పనులను చేపట్టడం వంటి అంశాలపై దృష్టి సారించారు. వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పటికీ గ్రామ ప్రజలకు తాగునీటి సమస్యలు ఎదురుకాకుండా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని వివరించారు.

**రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన**

ఎల్ నినో ప్రభావం వ్యవసాయ రంగంపై చూపే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని రైతులు నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. అందుబాటులో ఉన్న నీటి వనరులకు అనుగుణంగా పంటల సాగు చేపట్టడం, తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన



పెంపొందించుకోవడం వంటి అంశాలపై చర్చించారు. వ్యవసాయానికి అవసరమైన నీరు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకతను సమావేశంలో ప్రస్తావించారు.

**ఉపాధి హామీ పనులతో నీటి సంరక్షణకు ప్రాధాన్యం**

గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, నీటి సంరక్షణకు ఉపయోగపడే పనులను గుర్తించి చేపట్టాలని గ్రామసభలో చర్చించారు. వర్షపు నీటిని సంరక్షించడం, నీటి వనరులను కాపాడుకోవడం, భవిష్యత్తులో నీటి లభ్యత పెంపొందించే పనులకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా గ్రామాన్ని వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేలా సిద్ధం చేయాలని సూచించారు.

గ్రామాభివృద్ధికి సమష్టి కృషి అవసరం నీటి సంరక్షణ, గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామ ప్రజలు, రైతులు నీటి పొదుపు చర్యలను తప్పనిసరిగా పాటిస్తూ, అందుబాటులో ఉన్న వనరులను జాగ్రత్తగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. వర్షాభావ పరిస్థితులు ఏర్పడిన తర్వాత ఇబ్బందులు పడకుండా ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకోవడం ద్వారా సమస్యల తీవ్రతను తగ్గించవచ్చని తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తాగునీటి సరఫరా, వ్యవసాయం, ఉపాధి కల్పన వంటి అంశాలపై సంబంధిత శాఖల సహకారంతో సమన్వయ చర్యలు చేపట్టాలని గ్రామసభలో చర్చించారు.

ఈ ప్రత్యేక గ్రామసభలో గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ బూత్కూరి వెంకటరెడ్డి, ఎంపీవో లక్పతి నాయక్, పంచాయతీ కార్యదర్శి మహేష్, మాజీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందించిన పాపిశెట్టి రాము



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

అమంగల్ మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డుకు చెందిన కొట్ర ఆనంద్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం ప్రముఖ సంఘ సేవకులు, ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు మరియు కౌన్సిలర్ పాపిశెట్టి రాము ఆర్థిక సహాయం అందజేశారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు తన వంతు సహాయం అందించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా బాధిత కుటుంబానికి సహాయం అందించిన పాపిశెట్టి రామన్నకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపిశెట్టి రాము మిత్రమండలి సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీను నాయక్, వడ్డే మోని శివ, శంకర్ తదితరులు పాల్గొన్నారు. మానవత్వమే నిజమైన సేవ --- ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే సమాజానికి చేసే గొప్ప మేలు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో, రామన్న మిత్ర మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ కానుక!



**కడ్తాలలో మహిళలకు చీరల పంపిణీ.. ఆడబిడ్డలకు అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్**
**ప్రతి ఏటా బతుకమ్మ పండుగకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఉప్పల వెంకటేష్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కడ్తాల్ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కడ్తాల్ మండల కేంద్రంలో మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పండుగ వేళ పేద మహిళలకు అండగా నిలవాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. చీరలు అందుకున్న మహిళలు ఆనందం వ్యక్తం చేస్తూ ట్రస్ట్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. కడ్తాల్ మండల కేంద్రంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్, ఆమనగల్లు సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కంబాలపల్లి పరమేష్‌తో కలిసి మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, తెలంగాణ ఆడబిడ్డలకు అత్యంత ప్రీతిపాత్రమైన పండుగ సద్దుల బతుకమ్మ అని, ఈ పండుగ మహిళల ఐక్యతకు, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. పండుగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలనే ఉద్దేశంతో పేద మహిళలకు చీరలను అందజేసి బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా సేవా కార్యక్రమాలను మహిళలు ఈ సందర్భంగా అభినందించారు. ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలుస్తూ, పేద కుటుంబాలకు సహాయం అందించడం, మహిళల సంక్షేమానికి తోడ్పడటం వంటి కార్యక్రమాలు సమాజానికి ఉపయోగకరంగా ఉంటాయని పలువురు పేర్కొన్నారు. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంతో పాటు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలవడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పండుగలు కేవలం వేడుకలకే పరిమితం కాకుండా, పరస్పర ప్రేమాభిమానాలు, సేవాభావం, సామాజిక ఐక్యతను పెంపొందించేలా ఉండాలని అన్నారు. సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు చీరలు అందజేయడం ద్వారా వారిలో పండుగ ఆనందాన్ని మరింత పెంచేందుకు ఈ కార్యక్రమం దోహదపడింది. మహిళలు సంప్రదాయబద్ధంగా బతుకమ్మ వేడుకల్లో పాల్గొని తెలంగాణ సంస్కృతి వైభవాన్ని చాటాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు అమృతం పాండు, రాష్ట్ర యూత్ సెక్రటరీ హెచ్.ఆర్. మహేష్, నాయకులు లాయక్ అలీ, జగదీష్, కంబాలపల్లి అంజి, కంబాలపల్లి దాసు, కంబాలపల్లి శ్రీకాంత్, కంబాలపల్లి సురేష్, వెంకటేష్, ముబీన్, ఆదివాసీ సంఘం అధ్యక్షుడు శ్రీశైలం, సోషల్ మీడియా కన్వీనర్ సాయి, కిరణ్, ఒగ్గు మహేష్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## వెల్దండలో దసరా ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు

**సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అధ్యక్షతన సమావేశం**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)



వెల్దండ గ్రామంలో దసరా, ఎదురుకోళ్లు, సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా పండుగ వేడుకల నిర్వహణ, ఏర్పాట్లు, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై ఆమె అధ్యక్షతన గ్రామంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వేద పండితుల సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకొని పండుగ కార్యక్రమాల తేదీలను ఖరారు చేశారు. నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం మంగళవారం అక్టోబర్ 20న దసరా (విజయదశమి), బుధవారం ఎదురుకోళ్లు, గురువారం సద్దుల బతుకమ్మ వేడుకలను గ్రామంలో సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించారు. మూడు రోజుల పాటు గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనేలా ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు, బతుకమ్మ ఆటపాటలు నిర్వహించనున్నట్లు సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామ ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆమె కోరారు. పండుగకు వచ్చే భక్తులకు, గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేపడతామని తెలిపారు. ఉత్సవాలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, యువజన సంఘాల ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామ సంప్రదాయాలు, సంస్కృతి, ఐకమత్యాన్ని ప్రతిబింబించేలా వేడుకలను నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో, గ్రామ కార్యదర్శి గిరి, ఉప సర్పంచ్ ఎర్ర శ్రీనివాస్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆదివారం 18 అక్టోబర్ 2026
అగ్నిధార

# పడకల్‌లో బతుకమ్మ సంబరాలు..

**ముగ్గుల పోటీలు, జానపద గీతాలకు భారీ బహుమతులు!**
**సహజ పూలతో బతుకమ్మలు తయారు చేయాలి సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

పడకల్ గ్రామంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలో బతుకమ్మ సంబరాలు, ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. గ్రామ సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ వేడుకల్లో మహిళలు, యువతులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని నిర్వాహకులు సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బతుకమ్మ పోటీలతో పాటు పల్లె సంస్కృతిని ప్రతిబింబించే జానపద గీతాల పోటీలను కూడా నిర్వహించనున్నారు. గ్రామీణ కళలను ప్రోత్సహించడం, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించడం, మహిళల్లో ఐక్యతను పెంపొందించడం ఈ వేడుకల ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

**బతుకమ్మ పోటీల్లో విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు**

బతుకమ్మ సంబరాల్లో భాగంగా నిర్వహించే బతుకమ్మ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు నగదు బహుమతులు అందించనున్నారు.మొదటి బహుమతి 10,11 రెండవ బహుమతి: 7,11- మూడవ బహుమతి 5,116 బతుకమ్మలను



అందంగా, సృజనాత్మకంగా అలంకరించి పోటీల్లో పాల్గొనాలని నిర్వాహకులు మహిళలకు సూచించారు. ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని సహజంగా పూసిన పూలతోనే బతుకమ్మలను తయారు చేయాలని, ప్లాస్టిక్ పూలను ఉపయోగించకూడదని స్పష్టం చేశారు. ప్రకృతితో మమేకమైన తెలంగాణ పండుగ వైభవాన్ని కాపాడుతూ సంప్రదాయ పూలతో బతుకమ్మలను రూపొందించాలని కోరారు.

**పల్లె పాటలు.. జానపద గీతాలకు ప్రోత్సాహం**

తెలంగాణ పల్లె జీవనశైలిని, జానపద కళల వైభవాన్ని చాటిచెప్పేలా పల్లె పాటలు, జానపద గీతాల పోటీలను సైతం నిర్వహించనున్నారు. ఈ పోటీల్లో పాల్గొని తమ గాత్ర ప్రతిభను చాటే వారికి కూడా నగదు బహుమతులు అందజేయనున్నారు. మొదటి బహుమతి 10,116 రెండవ బహుమతి 7,116- మూడవ బహుమతి 5,116 గ్రామీణ కళాకారులు, మహిళలు, యువత తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఈ పోటీలు మంచి వేదికగా నిలవనున్నాయి. పల్లె పాటలు, జానపద గీతాల ద్వారా తెలంగాణ సంస్కృతి గొప్పతనాన్ని చాటిచెప్పాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. సాయంత్రం 5 గంటలకు వేడుకలు పడకల్ గ్రామ బస్టాండ్ సమీపంలోని దుర్గామాత ఆలయం వద్ద సాయంత్రం 5 గంటలకు బతుకమ్మ సంబరాలు, ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు. గ్రామ మహిళలు, యువతులు, జానపద గీతాలపై ఆసక్తి ఉన్నవారు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేయాలని సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి కోరారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు, పల్లె సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకుంటూ గ్రామంలో పండుగ వాతావరణాన్ని నింపాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# ఎల్ నినో ప్రభావంతో నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

**ఉపాధి హామీ కూలీలకు పని కల్పించాలని డిమాండ్ చేసిన అజీజ్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)



తలకొండ పల్లి మండలంలోని వెల్జాల్ గ్రామంలో ఎల్ నినో ప్రభావంతో వర్షాలు సరిగా కురవక వర్షాభావ పరిస్థితులు ఏర్పడుతున్న నేపథ్యంలో రైతులను ఆదుకోవాలని, పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని వెల్జాల్ గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో తీర్మానించారు. రైతులు, వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ వానరాశి రాములమ్మ, గ్రామపంచాయతీ కార్యదర్శిని కోరారు.

**రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలి**

తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో ఎల్ నినో ప్రభావంతో వర్షాలు సరిగా కురవకపోవడం, వ్యవసాయ రంగంపై పడుతున్న ప్రభావం, భవిష్యత్తులో ఎదురయ్యే నీటి సమస్యలపై చర్చించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు అందుబాటులో ఉన్న నీటి వనరులను బట్టి ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. వర్షాలపై ఆధారపడి సాగు చేసే రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకుని పంటల సాగుపై నిర్ణయాలు తీసుకోవాలని పేర్కొన్నారు.

**ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించాలి..**

వర్షాభావ పరిస్థితుల కారణంగా వ్యవసాయ పనులు తగ్గి ఉపాధి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కూలీలకు ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించాలని మాజీ ఉప సర్పంచ్ అజీజ్ కోరారు. కూలీలకు పని కల్పించి, నిబంధనల ప్రకారం వారికి కూలి డబ్బులు అందేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యతను గ్రామపంచాయతీ కార్యదర్శి తీసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు తగ్గిన సమయంలో ఉపాధి హామీ పథకం కూలీల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేలా ఉపయోగపడాలని అభిప్రాయపడ్డారు.

**నీటిని పొదుపుగా వినియోగించుకోవాలి**

ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తగ్గే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలందరూ నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని గ్రామసభలో పిలుపునిచ్చారు. తాగునీటిని వృథా చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులను అవసరాలకు అనుగుణంగా సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడకుండా గ్రామస్థాయిలోనే ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పంటలు ఎండిపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలి వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు ఎండిపోయి ఆర్థికంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రత్యేక గ్రామసభలో తీర్మానం చేసినట్లు తెలిపారు. పంట నష్టాన్ని సంబంధిత అధికారులు పరిశీలించి, అర్హులైన రైతులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల సమస్యలు, ఉపాధి హామీ కూలీల ఇబ్బందులు, నీటి కొరత వంటి అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సర్పంచ్ వానరాశి రాములమ్మ, గ్రామపంచాయతీ కార్యదర్శిని కోరారు.ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు, వ్యవసాయ కూలీలు ఇబ్బందులు ఎదుర్కోకుండా గ్రామస్థాయిలో అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని గ్రామసభలో అభిప్రాయపడ్డారు.

రైతులకు అండగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

వర్షాభావ పరిస్థితుల ప్రభావం గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై పడకుండా రైతులకు నష్టపరిహారం, కూలీలకు ఉపాధి, ప్రజలకు తాగునీటి భద్రత కల్పించే అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామసభలో కోరారు. ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసి, పరిష్కారానికి కృషి చేయాలని ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# దుర్గాదేవి నిమజ్జనంలో జాగ్రత్తలు పాటించాలి

అగ్నిధారన్యూస్ సుల్తానాబాద్

దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను జాగ్రత్తలు పాటిస్తూ ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ అన్నారు. శనివారం సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మండలంలోని వివిధ గ్రామాల దుర్గాదేవి ఉత్సవ కమిటీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఏ సి పి మాట్లాడుతూ, సంతోషంగా జరుపుకునే వేడుకలలో అపసృతులు జరగకూడదని ఎట్టి పరిస్థితుల్లో నిబంధనల ప్రకారం నడుచుకోవాలని మహిళలు చిన్నపిల్లలు ఊరేగింపులో జాగ్రత్తలు పాటించాలని ట్రాక్టర్ ప్రక్కన పైన చిన్నారులను కూర్చోబెట్టి వాహనాన్ని నడపవద్దని అలాగే ఊరేగింపు వేడుకలో విద్యుత్ వైర్లను గమనించాలని ట్రాక్టర్ గుంతలు స్పీడ్ బ్రేకర్లను గమనిస్తూ వెళ్లాలని అదుపు తప్పితే చిన్నారులు ట్రాక్టర్ టైర్ల కింద పడే అవకాశం ఉంటుందని గమనించి వాహనాన్ని నడపాలని కోరారు. మహిళలు ఊరేగింపులో కోలాటం ఆడిన సందర్భంలో పాలసీ రోడ్లకు పక్కన సేదతీరే సమయంలో ట్రాక్టర్ డ్రైవర్ గమనించాలని సూచించారు.అలాగే నిమజ్జనం సైతం నిర్ణీత గడువు లోపు చెరువులో నిమజ్జనం చేయాలని చెరువులోకి చిన్న పిల్లలు దిగకూడదని క్రేన్ సౌకర్యం లేదు కనుక పెద్ద వారే నిమజ్జనాన్ని చేపట్టాలని ప్రాణ నష్టం జరిగితే కుటుంబాలు చిన్నాభిన్నమవుతాయని తెలిపారు. ప్రశాంతంగా వేడుకలను జరుపుకొని ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ పొన్నమనేని రంజిత్ రావ్, ఎస్సై చంద్రకుమార్ పోలీస్ సిబ్బంది, ఉత్సవ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.



## రామగిరి ఖిల్లాకు రోప్‌వే

**పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ చొరవతో రోప్ వేకు మహర్దశ**

అగ్నిధారన్యూస్ సుల్తానాబాద్ :



దశాబ్దాలుగా సరైన పర్యాటక సదుపాయాల కోసం ఎదురుచూస్తున్న చారిత్రక రామగిరి ఖిల్లాకు కొత్త రోజులు రానున్నాయి. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్న ఎంపీ గడ్డం వంశీకృష్ణ కృషితో రామగిరి ఖిల్లాకు రోప్‌వే ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం ప్రాంత పర్యాటక అభివృద్ధిలో కీలక ముందడుగుగా నిలిచింది. చారిత్రక సంపదను పర్యాటక ఆకర్షణగా మలిచి, మంథని ప్రాంతానికి కొత్త గుర్తింపు తీసుకురావాలనే లక్ష్యంతో ఎంపీ చేసిన ప్రయత్నాలు ఫలితాన్ని ఫలితాన్ని ఇవ్వడంతో పెద్దపల్లి పార్లమెంటు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.రామగిరి ఖిల్లా ప్రాధాన్యతను గుర్తించిన పెద్దపల్లిఎంపీ గడ్డం వంశీకృష్ణఈ ప్రాంతాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి వినతిపత్రం సమర్పించి రోప్‌వే ఏర్పాటుకు కృషి చేశారు. ఖిల్లా చారిత్రక ప్రాధాన్యతతో పాటు పర్యాటకులకు మెరుగైన రవాణా సదుపాయాల అవసరాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. ఆయన చేసిన ప్రయత్నాలకు ఫలితంగా 2.1 కిలోమీటర్ల రోప్‌వే ప్రాజెక్టుకు రూ.2.46 కోట్ల నిధులు విడుదల చేసిన కేంద్రం కొండ దిగువ నుంచి ఖిల్లా శిఖరం వరకు రోప్‌వే ఏర్పాటు చేయడం ద్వారా పర్యాటకులు, సందర్శకులు సులభంగా పైకి చేరుకునే అవకాశం కలగనుంది. రామగిరి ఖిల్లాలోని చారిత్రక కట్టడాలు, ప్రకృతి అందాలు, అరుదైన ఔషధ మొక్కలను వీక్షించేందుకు ఈ సదుపాయం ఎంతో ఉపయోగపడనుందనీ ఎంపీ అన్నారు. రోప్‌వేతో పాటు ఇతర పర్యాటక మౌలిక సదుపాయాల అభివృద్ధికి కూడా రూ.2.50 కోట్ల అదనపు నిధులు మంజూరు రామగిరి ఖిల్లా అభివృద్ధి చెందితే మంథని, పెద్దపల్లి పరిసర ప్రాంతాల్లో పర్యాటకులుపెరిగే అవకాశం ఉందనీ దీంతో హోటళ్లు, రవాణా, చిరు వ్యాపారాలు, పర్యాటక సేవలకు డిమాండ్ పెరిగి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చి పర్యాటకులకు అందుబాటులోకి వస్తే, రామగిరి ఖిల్లా తెలంగాణలో ప్రముఖ పర్యాటక కేంద్రంగ మారనుందనీరామగిరి ఖిల్లాకు రోప్‌వే అభినందనీయమని పెద్దపల్లి ఎంపీ చొరవతో ముందుకు సాగుతున్న ఈ అభివృద్ధి పనులతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు టీజీఈజేఏసీ అండ



**ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలంగాణ గెజిటెడ్, నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ టీజీఈజేఏసీ నాయకులు భరోసా ఇచ్చారు. గత కొన్ని రోజులుగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో వివిధ ఉద్యోగ సమస్యల పరిష్కారం కోరుతూ నిరసన వ్యక్తం చేస్తున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల దీక్షా శిబిరాన్ని టీజీఈజేఏసీ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా దీక్ష చేస్తున్న ఉద్యోగులతో నాయకులు మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిశీలించి, వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యంగా ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలను తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి చొరవ చూపుతామని టీజీఈజేఏసీ తరఫున హామీ ఇచ్చారు. ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారని, అలాంటి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు, ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని నాయకులు అభిప్రాయపడ్డారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంఘాల మధ్య ఐక్యత, సమన్వయం అవసరమని పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యలను సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారం దిశగా కృషి చేస్తామని టీజీఈజేఏసీ నాయకులు సనాతన బాలస్వామి, పులి జ్వాల సందీప్ కుమార్ తెలిపారు. తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**ఆలయ ఫౌండర్ జూలూరు రమేష్ బాబు.**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి నియోజకవర్గంలో నేడు నిర్వహించిన వివిధ శుభకార్యాలు, పార్టీ కార్యక్రమాల్లో మాజీ శాసనసభ్యులు, కల్వకుర్తి బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి జైపాల్ యాదవ్ పాల్గొన్నారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాలకు హాజరైన ఆయన పలువురిని ఆప్యాయంగా పలకరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆలయ ఫౌండర్ జూలూరి రమేష్ బాబు తో కలిసి దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పాల్గొని స్థానిక నాయకులు, ప్రజలతో ముచ్చటించారు.ఈ సందర్భంగా పార్టీకి సంబంధించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్న జైపాల్ యాదవ్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను తెలుసుకుని, ప్రజలతో సత్సంబంధాలను కొనసాగించాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై నిరంతరం దృష్టి సారిస్తూ, పార్టీ శ్రేణులంతా ఐక్యంగా ముందుకు సాగాలని ఆయన సూచించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలను విస్తృతం చేయడంతో పాటు, ప్రజలతో మమేకమై పనిచేయడం ద్వారా పార్టీకి మరింత బలాన్ని చేకూర్చాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు, తెలంగాణ ఉద్యమకారిణి ధ్యాప విజితా రెడ్డి,పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు బావండ్ల మధు,మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్ ,పాల్గొన్నారు. ఆమెతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.

# సరస్వతీ దేవి అలంకరణలో భక్తులకు అమ్మవారి దర్శనం

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బీజేపీ నేత, తల్లోజు ఆచారి, జూలూరి రమేష్ బాబు**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)



కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా శనివారం అమ్మవారు సరస్వతీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమివ్వగా, ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా బీజేపీ నేత, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు ఆలయ ఫౌండర్ జూలూరి రమేష్ బాబు తో కలిసి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ప్రజలందరిపై అమ్మవారి కృపాకటాక్షాలు ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. సరస్వతీ దేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారిని దర్శించుకోవడం భక్తులకు ప్రత్యేక ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది. విద్య, జ్ఞానం, విజ్ఞానానికి ప్రతీకగా కొలువుదీరిన సరస్వతీ దేవి ఆశీస్సులతో విద్యార్థులు విద్యారంగంలో రాణించాలని, యువత ఉన్నత లక్ష్యాలను సాధించాలని, సమాజంలో శాంతి సౌభ్రాతృత్వాలు వెల్లివిరియాలని భక్తులు ప్రార్థనలు చేశారు.

ఈ పూజా కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, మహిళలు, స్థానిక బీజేపీ శ్రేణులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయంలో నిర్వహిస్తున్న ప్రత్యేక అలంకరణలు, పూజా కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. అమ్మవారి ఆశీస్సులతో కల్వకుర్తి ప్రాంత ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యం, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని భక్తులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో, ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు కల్మచర్ల గోపాల్, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాపిశెట్టి శీను, గోవింద శ్రీను, సంబు రమణ, శ్రీధర్, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జూలపల్లిలో భక్తిశ్రద్ధలతో దుర్గామాతకు ప్రత్యేక పూజలు

**కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్న సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)



తలకొండపల్లి మండలం జూలపల్లి గ్రామంలో దుర్గామాతకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జూలపల్లి గ్రామ సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ తన కుటుంబ సభ్యులతో కలిసి దుర్గామాతను దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ అమ్మవారిని ప్రార్థిస్తూ జూలపల్లి గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. గ్రామంలో ఎల్లప్పుడూ శాంతి, ఐకమత్యం, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని, ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు లభించాలని ప్రార్థించారు. గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ సుభిక్షంగా ముందుకు సాగాలని అమ్మవారిని వేడుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి భక్తిప్రపత్తులతో పూజలు నిర్వహించిన సర్పంచ్, గ్రామ ప్రజల సంక్షేమం, శ్రేయస్సు కోసం అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. దుర్గామాత అనుగ్రహంతో ప్రతి కుటుంబంలో సుఖశాంతులు నెలకొనాలని, గ్రామ ప్రజలంతా పరస్పర సహకారంతో ఐకమత్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. దుర్గామాత ప్రత్యేక పూజలతో జూలపల్లి గ్రామంలో భక్తిమయ వాతావరణం నెలకొంది. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తమ కుటుంబాల క్షేమం, గ్రామ అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ పూజా కార్యక్రమం గ్రామస్తుల్లో ఆధ్యాత్మిక భావనను మరింత పెంపొందించింది. అమ్మవారి ఆశీస్సులతో జూలపల్లి గ్రామం సుఖసంతోషాలతో, సుభిక్షంగా, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.

## జలసిరి విబిజీ రామ్ జి పథకంతో జల సంరక్షణకు బాటలు ఎంపీడీవో మసూద్ షరీఫ్



అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"

సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం మండల అభివృద్ధి అధికారి మసూద్ షరీఫ్ మీడియాతో మాట్లాడుతూ ప్రతి పొలంలో ఫారం పాండ్ ప్రతి నీటి బొట్టుకు భద్రత ప్రతి రైతుకు భరోసా ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గడం, అధిక ఉష్ణోగ్రతలు వంటి కారణాల వల్ల భూగర్భ జలాలపై ఒత్తిడి పెరుగుతోంది. ఈ పరిస్థితుల్లో వర్షపు నీటిని ఒడిసిపట్టి, భూగర్భ జలాలను పెంపొందించుకోవడం అత్యంత ఆవశ్యకం అని మండల అభివృద్ధి అధికారి మసూద్ షరీఫ్ అన్నారు

**రైతులకు సువర్ణ అవకాశం ఫారం పాండ్‌ల నిర్మాణం**

విబిజిర్యామ్ జి పథకం ద్వారా రైతుల పొలాల్లో ఫారం పాండ్‌ల నిర్మాణం చేపట్టి, వర్షపు నీటిని నిల్వ చేసుకోవడంతో పాటు భూగర్భ జలాల పెంపునకు కృషి చేయవచ్చు అని ఆయన అన్నారు ఈ ఫారం పాండ్‌లు పంటలకు నీటి భద్రత కల్పించడంలో, కరువు పరిస్థితులను ఎదుర్కోవడంలో, వ్యవసాయాన్ని మరింత సుస్థిరంగా మార్చడంలో ఉపయోగపడతాయి అని

రైతన్నలకు విజ్ఞప్తి చేశారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, అర్హతలు, పథకం నిబంధనలకు అనుగుణంగా తమ పొలాల్లో ఫారం పాండ్‌ల నిర్మాణానికి ముందుకు రావాలి. నేటి నీటి సంరక్షణే రేపటి పంటలకు జీవాధారం!

**వేజ్ సీకర్స్‌కు ఉపాధి -- గ్రామీణాభివృద్ధికి చేయూత.**

ఫారం పాండ్‌ల నిర్మాణం ద్వారా వేజ్ సీకర్స్‌కు గ్రామంలోనే ఉపాధి లభిస్తుంది. కూలీలకు పని కల్పించడంతో పాటు, రైతుల పొలాల్లో నీటి వనరులను అభివృద్ధి చేసుకోవడానికి ఈ పథకం దోహదపడుతుంది. తద్వారా కూలీలకు ఉపాధి , రైతులకు నీటి భద్రత , గ్రామానికి సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుంది అని మండల అభివృద్ధి అధికారి మసూద్ షరీఫ్ అన్నారు ఈ కార్యక్రమంలో ఎన్ ఆర్ ఈజిఎస్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## పారిశుధ్య కార్మికులకు దసరా కానుకగా నూతన వస్త్రాలు

**1వ డివిజన్ కార్పొరేటర్ విజయ మల్లేష్ అభినందనీయ సేవలు**

అగ్ని ధార న్యూస్ ,( రామగుండం):

విజయదశమి పండుగను పురస్కరించుకుని రామగుండం నగరపాలక సంస్థ 1వ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు, మిషన్ భగీరథ, ఎన్పీడీసీఎల్, మున్సిపల్ ఎలక్ట్రికల్ సిబ్బందికి కార్పొరేటర్ మడిపెల్లి విజయ మల్లేష్ శనివారం నూతన వస్త్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం సేవలందిస్తూ నగర పరిశుభ్రత, అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న సిబ్బంది సేవలు అభినందనీయమన్నారు. ప్రతి ఏడాది దసరా సందర్భంగా వారికి నూతన వస్త్రాలు అందించడం ఆనందంగా ఉందని తెలిపారు. సిబ్బంది ఇదే స్ఫూర్తితో ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. డివిజన్ ప్రజలకు, ఉద్యోగులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ సోషల్ మీడియా ఇన్‌ఛార్జి గుర్రాల మల్లేష్ యాదవ్, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు. నూతన వస్త్రాలు అందించిన కార్పొరేటర్‌కు సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామీణ రహదారులకు మహర్దశ ఎంపీడీవో మసూద్ షరీఫ్







అగ్నిధారన్యూ "(సంగారెడ్డి)"

సంగారెడ్డి జిల్లా రాయికోడ్ ఎంపీడీవో మాసుద్ షరీఫ్ మాట్లాడుతూ గ్రామాల మధ్య రహదారి అనుసంధానాన్ని మెరుగుపరిచి, వర్షాకాలంలో రాకపోకల ఇబ్బందులను తొలగించే లక్ష్యంతో రాయికోడ్ మండలంలో ఉపాధి హామీ పథకం ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో రూ.60 లక్షల అంచనా వ్యయంతో రెండు కల్వర్టు బ్రిడ్జిల నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించారు

**రాయికోడ్ -- జంబగీ కె రూ.30 లక్షలు**

**నాగ్వార్ -- రాఘవపురం: రూ.30 లక్షలు**

ఈ నిర్మాణాలతో గ్రామీణ రహదారి సౌకర్యాలు మెరుగుపడి, ప్రజలకు సురక్షితమైన, సులభమైన రాకపోకలు అందుబాటులోకి రానున్నాయి ఎంపీడీవో మసూద్ షరీఫ్ తెలియజేశారు

అలాగే జంబిగి కే గ్రామంలో సర్పంచ్ ప్రత్యేక శ్రద్ధతో మేకలు, గొర్రెలు, గేదెలకు నిరంతరం త్రాగేనీరు అందించేందుకు నీటి తొట్టెలు విబిజిరామ్ జి నిధులతో నిర్మాణం చేపట్టారు అంచనా వ్యాయం 30000 నీటి తొట్టెల ద్వారా పశువులకు త్రాగేందుకు నీరు ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు

## మంత్రి వివేక్ తో మర్యాదపూర్వక భేటీ

అగ్నిధార న్యూస్ ,(హైదరాబాద్):



తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, గనుల శాఖ మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామిని శనివారం హైదరాబాద్ సచివాలయంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో బొంకూరి మధుతో పాటు సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర అధ్యక్షుడు వినయ్ కుమార్, సీనియర్ నాయకులు పానుగంటి రాజలింగం, అక్కపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగకు వీధి దీపాల ఏర్పాటు

అగ్నిధార న్యూస్ కమన్పూర్



శనివారం పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో బతుకమ్మ పండుగ వీధి దీపాల వెలుగుల మధ్యన జరుపుకోవాలని జూలపల్లి సర్పంచ్ పోలుదాసరి వనిత సాయికుమార్ ఆధ్వర్యంలో 1,2,3,4,5,6,7వార్డులలో ఎల్‌ఈడి వీధి దీపాలు పెట్టించడం తోపాటుమరియు గ్రామంలో బతుకమ్మ ఆడే ప్రతి చోట ఆడపడుచులకు ఇబ్బంది కలగకుండా వెలుగుల మధ్య బతుకమ్మ ఆడుకోవడానికి వీలుగా 150,100 వాట్స్‌ఐమాక్స్ ఎల్‌ఈడి లైట్లు పెట్టించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం రాజమహేందర్ వార్డు సభ్యులు చొప్పరి లక్ష్మి వేముల సత్యనారాయణ యుద్ధమారి పద్మ శ్రీనివాస్ చిట్యాల రాయమల్లు ఇరుగురాల రమేష్ గ్రామపంచాయతీ సిబ్బంది కారోబార్ బర్ల భూమయ్య ఎలక్ట్రిషన్ శేఖర్ పాల్గొనడం జరిగింది

## అమ్మవారికి ప్రత్యేక పూజలు



**సుభాష్ నగర్ దుర్గామాతను దర్శించుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాండ్ల మోహన్.**

అగ్నిధార న్యూస్ కమన్పూర్

కమాన్పూర్ మండల కేంద్రంలోని సుభాష్ నగర్ లో ప్రతి సంవత్సరం ఘనంగా అమ్మవారు శరన్నవరాత్రుల ఉత్సవాలు దుర్గ మాత ప్రతిష్టాపన ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. దుర్గామాత సుభాష్ నగర్ కమిటీ ఆహ్వానం మేరకు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాండ్ల మోహన్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు మాజీ వార్డ్ సభ్యుడు పోతుల కుమార్ ఆసం ప్రశాంత్ అనిల్ గాండ్ల రాజు టెక్కం మహేందర్ మరియు పోతుల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పర్యటన

**ఎంపీ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు**

అగ్నిధార న్యూస్‌మహమ్మదాబాద్:



ఆరు గ్రామాల్లో పర్యటన.. బీజేపీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలి

పరిగి నియోజకవర్గ పరిధిలోని మహమ్మదాబాద్ మండలంలో ఆదివారం చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి పర్యటించనున్నారు. ఎంపీ నిధులతో వివిధ గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించనున్నారు. ఈ పర్యటనలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు యు. రమేష్‌తో పాటు నియోజకవర్గ నాయకులు పాల్గొననున్నారు. ఆరు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం! ఎంపీ స్థానిక ప్రాంత అభివృద్ధి నిధులతో చేపట్టిన పనుల ప్రారంభోత్సవాల్లో భాగంగా బాపన్‌కుంట, కొలింపల్లి, వెంకట్‌రెడ్డిపల్లి, మంగంపేట తండా, మంగంపేట, చౌదర్‌పల్లి తండా గ్రామాల్లో ఎంపీ పర్యటించనున్నారు. ఆయా గ్రామాల్లో పూర్తయిన అభివృద్ధి పనులను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఆదివారం ఉదయం 11 గంటల నుంచి ప్రారంభోత్సవ కార్యక్రమాలు కొనసాగనున్నాయి. మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని వెంకట్‌రెడ్డిపల్లి గ్రామంలో ఏర్పాటు చేశారు.

**కార్యక్రమాలను విజయవంతం చేయాలి**

ఈ పర్యటనను పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, అనుబంధ మోర్చాల నాయకులు, పార్టీ అభిమానులు, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని పార్టీ నాయకులు కోరారు.

## మహమ్మదాబాద్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక





**జర్నలిస్టుల హక్కుల కోసం సమర శంఖం**

అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:

అక్టోబర్ 17 మహమ్మదాబాద్ మండల జర్నలిస్టుల సమస్యల పరిష్కారం,హక్కుల పరిరక్షణే లక్ష్యంగా మహమ్మదాబాద్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఆంధ్రజ్యోతి నాగరాజు,అధ్యక్షుడిగా సాక్షి బాలరాజ్, ఉపాధ్యక్షులుగా ఈనాడు దస్తయ్య, నమస్తే తెలంగాణ గోవర్ధన్, ప్రధాన కార్యదర్శిగా అగ్నిధార వెంకటేష్, కార్యదర్శిగా ఆంధ్రప్రభ దానకరి రవి, కోశాధికారి హన్మంత్, కార్యవర్గ సభ్యులుగా కొత్త గోపాల్, జె. విరాజి, రామకృష్ణారెడ్డి, రాజు, అంజి, మల్కయ్య, రమేష్, గౌరీ శంకర్, ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని జర్నలిస్టులు శాలువాలతో సన్మానించారు. జర్నలిస్టుల ఐక్యతను బలోపేతం చేస్తూ,వారి సంక్షేమం,హక్కుల పరిరక్షణకు నూతన కమిటీ కృషి చేయాలని పలువురు జర్నలిస్టులు ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కుమరం భీమ్ వర్ధంతి ఏర్పాట్లను పర్యవేక్షించిన డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ

**జోడేఘాట్‌లో ఏర్పాట్ల పరిశీలన..**

**ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు**

**కెరమెరి :** కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలోని చారిత్రక జోడేఘాట్‌లో శనివారం నిర్వహించనున్న ఆదివాసీ వీరుడు కుమరం భీమ్ వర్ధంతి కార్యక్రమానికి సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.వర్ధంతి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ఆదివాసీలు, ప్రజలు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలిస్తూ, తాగునీరు, పారిశుధ్యం, ప్రజల రాకపోకలు, వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అదేవిధంగా, కార్యక్రమానికి హాజరయ్యే సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ శాఖ అధికారులతో కలిసి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. జనసందోహాన్ని నియంత్రించడం, వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడం, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఆదివాసీల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన కొమరం భీమ్ వర్ధంతి కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ పేర్కొన్నారు. కార్యక్రమానికి వచ్చే ప్రతి ఒక్కరికీ అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమం లో ఐటీడీఏ ఏ పి ఓ ఆత్రం భాస్కర్, సి ఐ వేణుగోపాల్, ఎస్ ఐ రాజు ఏ టీ డి ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు గిరిజన సంక్షేమ శాఖతో పాటు పోలీస్ శాఖ, ఇతర సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

## సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్

**మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి**

**హుజురాబాద్ :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకల నిర్వహణ కోసం హుజురాబాద్ పట్టణంలోని బతుకమ్మ స్థలాల్లో చేపడుతున్న ఏర్పాట్లను మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బతుకమ్మ ఆడే ప్రదేశాన్ని పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బతుకమ్మ ఆటలు ముగిసిన అనంతరం పూల బతుకమ్మలను నిమజ్జనం చేసే నీటి ప్రదేశాన్ని కూడా శుభ్రపరచాలని సూచించారు. బతుకమ్మ ఆడేందుకు వచ్చే మహిళలకు సౌకర్యంగా ఉండేలా అవసరమైన చోట్ల వీధి దీపాలు ఏర్పాటు చేయాలని అధికారులకు తెలిపారు. పండుగకు వచ్చే మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. సుహాసిని వెంట పట్టణ సీఐ కరుణాకర్, టౌన్ ప్రెసిడెంట్ తిరుపతి, కౌన్సిలర్లు సునీత బాబు, గోస్కుల రాజ్ కుమార్, ఖలీల్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిరణ్,పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బస్టాండ్‌లో 'బేటీ బచావో బేటీ పడావో' కార్యక్రమం

**నిజామాబాద్ :** మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల మరియు ట్రాన్స్‌జెండర్ సంక్షేమ శాఖ జిల్లా మహిళా సాధికారత కేంద్రం (ఆఊఇచి) ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ బస్టాండులో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా బేటీ బచావో బేటీ పడావో లోగోతో పాటు అత్యవసర సహాయ హెల్ప్‌లైన్ నంబర్లతో కూడిన హ్యాండిల్స్‌ను బస్సుల్లో ఫిట్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీ వెంకటరమణ గారు , జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి సౌందర్య గారు , అర్బన్ సీడీపీఓ శ్రీమతి విజయలక్ష్మి గారు , డిపో ౦ఇ శ్రీమతి వసుంధర గారు , జిల్లా మిషన్ కోఆర్డినేటర్ శ్రీమతి స్వప్న గార్ల చేతుల మీదుగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో భాగంగా జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి సౌందర్య గారు మాట్లాడుతూ బాలికల రక్షణ, విద్య, మహిళల భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడం, అత్యవసర పరిస్థితుల్లో హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించుకునేలా ప్రజలను చైతన్యపరచడం ప్రధాన ఉద్దేశం అని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## దుర్గమ్మ ఆశీస్సులతో నూతన ఓపెన్‌కాస్ట్ గనులు త్వరగా ప్రారంభం కావాలి

**బెల్లంపల్లి ఏరియా అభివృద్ధి చెందాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు**

**ఏరియా పనులశాలలో అన్నదాన కార్యక్రమం..**

**ముఖ్య అతిథిగా జనరల్ మేనేజర్ రమేష్**

**తాండూర్;** దుర్గా నవరాత్రుల సందర్భంగా బెల్లంపల్లి ఏరియా పనులశాలలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ రమేష్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బెల్లంపల్లి ఏరియాలో నూతనంగా ఏర్పాటు కానున్న ఓపెన్‌కాస్ట్ గనులు త్వరగా ప్రారంభమై, ఏరియా మరింత అభివృద్ధి చెందాలని అమ్మవారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షులు పేరం శ్రీనివాస్, ఏఐటీయూసీ శాఖ కార్యదర్శి ఎస్. తిరుపతి, ఐఎన్‌టీయూసీ ఏరియా కార్యదర్శి బూర శ్రీనివాస్, పనులశాల కార్యదర్శి కందుల తిరుపతి, జనరల్ మేనేజర్ కార్యాలయ పిట్ కార్యదర్శి కే. భీమేష్, నాయకులు సత్యనారాయణ, పోశం, రాజేష్, ఏఐటీయూసీ నాయకులు కోడెం అశోక్, ఏఐటీయూసీ శాఖ ఉపాధ్యక్షులు బయ్య మొగిలి పాల్గొన్నారు.అలాగే పనులశాల అధికారి జ్ఞానేశ్వర్, నరేష్, ఏరియా ఇంజనీర్ వీరన్న, కైరిగూడ ప్రాజెక్టు అధికారి ఎం. నరేందర్, నిర్వాహకులు శంకర్, ఏరియా సర్వే అధికారి వినోద్ కుమార్‌తో పాటు జనరల్ మేనేజర్ కార్యాలయంలోని వివిధ విభాగాల అధికారులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏరియా నాయకులు, అధికారులను మర్యాదపూర్వకంగా సన్మానించారు. దుర్గా నవరాత్రుల వేడుకల్లో భాగంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో అధికారులు, కార్మికులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## భూ వివాదంతో రైతు ఆత్మహత్యాయత్నం

**రెండున్నర గుంటల భూమి విషయంలో వేధింపులంటూ బాధితుడి భార్య ఆరోపణ**

**హుజురాబాద్** భూ వివాదం కారణంగా తీవ్ర మనస్తాపానికి గురైన ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన హుజురాబాద్ మండలం శాలపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. శాలపల్లి గ్రామానికి చెందిన శనవేని పోషయ్యకు అదే గ్రామానికి చెందిన గద్దల నాగరాజుతో రెండున్నర గుంటల భూమి విషయంలో వివాదం ఉన్నట్లు తెలుస్తోంది.తమకు చెందిన భూమిని అప్పగించాలని పలుమార్లు కోరినప్పటికీ, తన వద్ద అన్ని భూ పత్రాలు ఉన్నాయని చెబుతూ నాగరాజు బెదిరింపులకు పాల్పడుతున్నాడని పోషయ్య భార్య రాజమ్మ ఆరోపించారు. భూమి విషయమై ప్రశ్నించిన ప్రతిసారీ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతానంటూ వేధించాడని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పరిణామాలతో తీవ్ర మనోవేదనకు గురైన పోషయ్య ఇంట్లో ఉన్న గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు ఆయనను చికిత్స నిమిత్తం హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.తమకు న్యాయంగా దక్కాల్సిన భూమిని తిరిగి ఇప్పించాలని, తన భర్తను వేధించిన వారిపై విచారణ జరిపి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని బాధితుడి భార్య రాజమ్మ పోలీసులను, సంబంధిత అధికారులను వేడుకుంటున్నారు. భూ వివాదంపై అధికారులు

## ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో అర్హులకు అన్యాయం

**రాజకీయ జోక్యంపై విచారణ జరపాలి**

**తెలంగాణ దళిత బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొగురం రమేష్ డిమాండ్**

**అగ్ని ధార న్యూస్ ,(రామడుగు) :**

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనూ ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో అర్హులకు అన్యాయం జరుగుతోందని తెలంగాణ దళిత బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొగురం రమేష్ ఆరోపించారు. కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలోని పలు గ్రామాల్లో రాజకీయ జోక్యంతో ఇళ్ల కేటాయింపులు జరుగుతున్నాయని, కొందరు సర్పంచులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తమకు అనుకూలమైన వారికే ప్రాధాన్యమిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కృషి చేసిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన అర్హులకూ ఇళ్ల కేటాయింపుల్లో అన్యాయం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అర్హుల ఎంపికలో పారదర్శకత పాటించాలని, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా స్పందించి విచారణ జరిపించాలని కోరారు. అర్హులకు న్యాయం జరగకపోతే అన్ని దళిత, బీసీ సంఘాలను కలుపుకొని రామడుగు ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. అవసరమైతే జిల్లా స్థాయిలో ఇందిరమ్మ ఇళ్ల అర్హుల పోరాట కమిటీని ఏర్పాటు చేసి, సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని మొగురం రమేష్ తెలిపారు.

## చందనాపూర్‌లో ఉచిత ఎక్స్‌రే వైద్య శిబిరం

**80 మందికి పరీక్షలు.. ఉచితంగా మందుల పంపిణీ**

**అగ్ని ధార న్యూస్,( రామగిరి) :**

గ్రామ సర్పంచ్ కొండ మంజుల--శ్రీనివాస్ ఆధ్వర్యంలో చందనాపూర్‌లో ఉచిత ఎక్స్‌రే వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ ప్రదీప్ ఆదేశాల మేరకు ఎంఎల్‌హెచ్‌పీ అనూష శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 80 మందికి ఎక్స్‌రే పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు.గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని సర్పంచ్ కొండ మంజుల--శ్రీనివాస్ తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం వెంకటలక్ష్మి, ఆశా కార్యకర్తలు స్వర్ణలత, సునీత, నీల పాల్గొన్నారు.

## మూర్మూర్ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి నీరందించాం

**బీఆర్ఎస్ నాయకుల విమర్శలకు కాంగ్రెస్ నేతల కౌంటర్**

**అగ్ని ధార న్యూస్ ,(అంతర్గాం) :**

రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్‌సింగ్ ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం అన్నారు. రాజకీయ ఉనికి కోసమే బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ తరఫున పేర్కొన్నారు. మూర్మూర్, కుక్కలగూడూర్ బండల వాగు ఎత్తిపోతల పథకాన్ని ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో పూర్తి చేయించి, ట్రయల్ రన్ ద్వారా పంటలకు నీరందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడ్డి తిరుపతి గౌడ్, సర్పంచులు కొలిపాక చంద్రారెడ్డి, గాదె సుధాకర్, అంగోత్ రవి నాయక్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంగళపల్లిలో శ్రీ లక్ష్మీదేవిని దర్శించుకున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

ఆమనగల్ మండలం మంగళపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీదేవి అలంకారంలో కొలువుదీరిన అమ్మవారిని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు స్థానిక నాయకులు, గ్రామస్తులు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. దేవి నవరాత్రుల పర్వదినం ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యాలను నింపాలని ఆకాంక్షించారు. శ్రీ లక్ష్మీదేవి అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, రైతులకు పాడిపంటలు సమృద్ధిగా పండాలని, గ్రామాలు అభివృద్ధి చెందాలని కోరుకున్నట్లు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.దేవి నవరాత్రుల సందర్భంగా గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపాయి. అమ్మవారి దర్శనం కోసం భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొంటున్నారు. నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్నాయి.ఈ కార్యక్రమంలో, మాజీ ఎంపీటీసీ ఎర్రవోలు శ్రీనివాస్ (కేకే), సర్పంచ్ మౌనిక శివ, ఉపసర్పంచ్ వరికుప్పల శ్రీనివాస్, గ్రామ వార్డు సభ్యులు వరికుప్పల రాఘవేందర్, వెంకటేశ్వర్లు, రాక్య ప్రభు లింగం, గండికోట జంగయ్య, ఎడ్ల శ్రీశైలం, దుర్గాపురం అయోధ్య, తిప్పిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం, ఎర్రవోలు మహేష్, శ్రీకాంత్, శివ తదితరులతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆధార్ సేవా కేంద్రం ఏర్పాటుతో స్థానికంగానే మరింత మెరుగైన సేవలు

**ప్రారంభోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నిజామాబాద్ :** ఆధార్ సేవా కేంద్రం ద్వారా ప్రజలకు స్థానికంగానే మరింత మెరుగైన సేవలు లభిస్తాయని కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడించారు. నిజామాబాద్ నగరంలోని కోటగల్లి మున్నూరుకాపు సంఘం భవనంలో భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) ఆధ్వర్యంలో నూతనంగా నెలకొల్పిన ఆధార్ సేవా కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆధార్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు, ఆధార్‌కు సంబంధించిన వివిధ సేవలను సులభంగా, పారదర్శకంగా అందించాలనే ఉద్దేశంతో ఆధార్ సేవా కేంద్రాల విస్తరించడం జరుగుతోందని తెలిపారు. ఇదివరకు ఆధార్ సేవల కోసం హైదరాబాద్ కు వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం నిజామాబాద్ సహా తెలంగాణలో 10 ప్రాంతాలలో ఆధార్ సేవా కేంద్రాలను కొత్తగా అందుబాటులోకి తెచ్చారని అన్నారు. దీనివల్ల ప్రజలు ఆధార్‌కు సంబంధించిన సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, స్థానికంగానే సేవలు పొందేందుకు ఇవి ఉపయోగపడతాయని అన్నారు. ఆధార్ సేవా కేంద్రం ద్వారా కొత్త ఆధార్ నమోదు, ఆధార్ కార్డులో వివరాల సవరణ, చిరునామా మార్పు, పేరు, పుట్టిన తేదీ వంటి వివరాల్లో అర్హత మేరకు మార్పులు చేసుకునే వెసులుబాటు కలిగిందన్నారు. ఆధార్ సేవల కోసం కేంద్రానికి వచ్చే ప్రజలు తమ వెంట అవసరమైన గుర్తింపు, చిరునామా, జనన తేదీ ధ్రువీకరణ పత్రాలను సంబంధిత సేవకు అనుగుణంగా తీసుకురావాలని తెలిపారు. వివిధ సేవలకు సంబంధించి యూఐడీఏఐ నిర్దేశించిన నిర్ణీత రుసుము మాత్రమే చెల్లించాలని సూచించారు.నిజామాబాద్ లో నూతన ఆధార్ సేవా కేంద్రం అందుబాటులోకి రావడం వల్ల నగర ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల వారికి కూడా ఆధార్ సంబంధిత సేవలు పొందడంలో సౌలభ్యం

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:**

గాధిర్యాల్ గ్రామానికి చెందిన ఫకీర్ మల్లీక్ శుక్రవారంరోడ్డు ప్రమాదంలో చనిపోవడంతో విషయం తెలుసుకున్న గాధిర్యాల గ్రామ సర్పంచ్ మాణిక్యమ్మ, మాజీ సర్పంచ్ పెరికిటి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో పోగుచేసిన 5000 రూపాయలు బాధిత కుటుంబానికి శనివారం నాడు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాణిక్యమ్మ, ఉప సర్పంచ్ హనుమంతు గౌడ్, బిఆర్ఎస్ నాయకులు హస్నాబాద్ వెంకటరమణ రెడ్డి, గుముడాల కృష్ణయ్య, కేహెచ్ సాయిలు, అనంతయ్య తదితరులు ఉన్నారు

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందాలి



**కొమిరెడ్డిపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ**

**మహమ్మదాబాద్/గండీడ్,**

అక్టోబర్ 17: గండీడ్ మండలం కొమిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సుజాత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా నాయకులు సూచించారు. రేషన్ కార్డులు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపయోగకరమని, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు ఇవి కీలకమని పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులకు కార్డుల పంపిణీతో ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుజాతతో పాటు మూడో వార్డు సభ్యుడు సీనయ్య, నాలుగో వార్డు సభ్యుడు తిరుమలయ్య, ఐదో వార్డు సభ్యుడు చంద్రయ్య, మాజీ సర్పంచ్ గంటల బాలకృష్ణయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాలకాడి వెంకటయ్య, డీజే రాము, మక్సుద్, కాంగ్రెస్ యువ నాయకుడు టైగర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, లబ్ధిదారులు హాజరై స్మార్ట్ రేషన్ కార్డులను అందుకున్నారు.

## వైన్స్ లైసెన్సుల వ్యవహారంపై విచారణ జరపాలి



**నిబంధనలు ఉల్లంఘించిన షాపుల లైసెన్సులు రద్దు చేయాలి**

**తెలంగాణ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్**

**అగ్ని ధార న్యూస్ ,(కరీంనగర్) :**

జిల్లాలో వైన్స్ లైసెన్సుల వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు. టెండర్ల ద్వారా లైసెన్సులు పొందిన కొందరు వాటిని ఇతరులకు అధిక మొత్తాలకు విక్రయించారని, అనధికారిక బెల్ట్ షాపుల ద్వారా అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారనే ఫిర్యాదులున్నాయని పేర్కొన్నారు. ఎక్సైజ్ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, అక్రమాలు నిర్ధారణ అయితే సంబంధిత లైసెన్సులు రద్దు చేయడంతోపాటు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులు స్పందించకపోతే తెలంగాణ జనతా పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ ఎక్సైజ్ భవన్ ఎదుట ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళన చేపడతామని శివరాజ్ ఒక ప్రకటనలో హెచ్చరించారు.

## బతుకమ్మ ఏర్పాట్లలో నిర్లక్ష్యం

**ఎన్టీపీసీ, మున్సిపల్ అధికారుల మధ్య సమన్వయ లోపం 1వ డివిజన్ కార్పొరేటర్ మడిపెల్లి విజయ మల్లేష్ ఆవేదన**

**అగ్ని ధార న్యూస్ ,(రామగుండం) :**



నగరపాలక సంస్థ పరిధిలోని 1వ డివిజన్‌లో బతుకమ్మ వేడుకల ఏర్పాట్లపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని కార్పొరేటర్ మడిపెల్లి విజయ మల్లేష్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎన్టీపీసీ సీఎస్ఆర్ నిధులతో విద్యుద్దీపాలు ఏర్పాటు చేసి, మైదానాన్ని చదును చేసి మహిళలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేవారని తెలిపారు. ఈ ఏడాది సరైన ఏర్పాట్లు చేయకుండా కొద్దిపాటి లైట్లు మాత్రమే ఏర్పాటు చేయడంతో వేడుకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఏర్పాట్ల బాధ్యతపై ఎన్టీపీసీ, మున్సిపల్ అధికారులు ఒకరిపై మరొకరు నెపం వేసుకుంటున్నారని విమర్శించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి మైదానంలో మట్టి పోసి చదును చేయడంతోపాటు, సరిపడా సిరీస్ బల్బులు, విద్యుద్దీపాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బతుకమ్మ పండుగ నేపథ్యంలో మహిళలకు ఇబ్బందులు కలగకుండా తక్షణమే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కోరారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com